సాక్షి 24|7
సూర్యాపేట
బుధవారం 3-1-2018

అనర్హత వేటు..!

ఎన్నికల లెక్క చెప్పని నాయకులపై ఎలక్షన్ కమిషన్ కొరడా

- జిల్లాలో 167 మంది అభ్యర్థులపై చర్య
- అంతా ఓడిపోయిన వారే
- మూడేళ్లపాటు పోటీకి అనర్హులు
- వీరిలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు
- సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థుల విషయంలో నో క్లారిటీ

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి లెక్కలు చూపని అభ్యర్థులపై ఎన్నికల కమిషన్ కొరడా ఝుళిపించింది. ఎన్నికల ఖర్చు చూపనివారిపై అనర్హత వేటు వేసింది. వేటు పడిన అభ్యర్థులు మూడేళ్లపాటు ఏ ఎన్నికల్లో కూడా పోటీ చేయడానికి వీలు లేదని తేల్చి చెప్పింది.

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : జిల్లాలో 167 మంది అభ్యర్థులపై వేటు పడింది. వీరిలో 2013లో జరిగిన ఎన్నికల్లో పోటీచేసిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులు 118 మంది, 2014లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసిన కౌన్సిలర్ అభ్యర్థులు 49 మంది ఉన్నారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు ఈసీకి లెక్కలు చూపినట్లు సమాచారం. ఓడిపోయిన వారు మాత్రమే లెక్కలు చూపలేదు. వీరు 2020 డిసెంబర్ వరకు ఎలాంటి

- మిగతా 2లో ▶



ఫుల్ కిక్కు

నూతన సంవత్సర వేడుకల్లో ఏరులైన మద్యం

- డిసెంబర్ 31 నాడే రూ.6.39 కోట్ల మద్యం అమ్మకాలు
- ఒక్క నెలలోనే ఉమ్మడి జిల్లాలో మద్యం సేల్స్ రూ.169.38 కోట్లు
- 2016 డిసెంబర్‌తో పోలిస్తే ప్రభుత్వానికి అదనపు రాబడి రూ.44.89 కోట్లు

వివరాలు 10లో



డిసెంబర్‌లో మద్యం అమ్మకాలు (రూ.కోట్లలో)

2016లో	2017లో
124.49	169.38

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డిసెంబర్‌లో మద్యం అమ్మకాలు ఫుల్‌జోష్‌లో ఉన్నాయి. పాత సంవత్సరం 2017కు వీడ్కోలు చెబుతూ 2018కి స్వాగతం పలకడంలో మందుబాబులు మద్యాన్ని ఏరులై పారించారు. ఎక్సైజ్ అధికారులు వైన్స్‌లను అర్ధరాత్రి 12 గంటల దాకా, బార్లను ఒంటి గంట వరకు అనుమతిచ్చారు. సాధారణ రోజులతో పోలిస్తే డిసెంబర్ 31న రూ.6.39 కోట్ల విలువైన మద్యాన్ని విక్రయించారు.

– నల్లగొండ

బాలికలకు 'ఆరోగ్య'కిట్లు

- కేజీబీవీ, మోడల్ స్కూళ్ల విద్యార్థినులకు సరఫరా
- పేటలో మొదలైన పంపిణీ
- జిల్లాలో 3,875మంది స్టూడెంట్స్‌కు ప్రయోజనం

– సూర్యాపేట



- వివరాలు 16లో

పలుగూ పార పట్టి..

- పరిసరాలు శుభ్రం చేసి.. గుంతలు తీసి.. మొక్కలు నాటి..
- ఎస్పీ కార్యాలయంలో పోలీస్‌బాస్ శ్రమదానం



– సూర్యాపేటక్రైం - 2లో

ప్రభుత్వ భూమి పరాధీనం

- చిలుకూరు మండలం జెర్రిపోతులగూడెంలో భూ దందా
- 3.20 ఎకరాలు ఆక్రమణ

- వివరాలు 7లో

మినీ FOCUS

పంచ్ పడితే పతకమే!

- వివరాలు 11లో

కోమటిరెడ్డి వర్సెస్ ఉత్తమ్ వర్గం



కాంగ్రెస్‌లో మళ్లీ మాటల యుద్ధం

- మునుగోడునుంచి పోటీ చేస్తానని వెల్లడి
- ఉగాది నాటికి అసెంబ్లీ అభ్యర్థుల ప్రకటన
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను ప్రకటించే అధికారం టీపీసీసీకి లేదు
- చర్చనీయాంశమైన రాజగోపాల్ ప్రకటన
- కాంగ్రెస్‌లో తెరపైకి వర్గపోరు

సాక్షి, యాదాద్రి : కాంగ్రెస్ పార్టీలో మళ్లీ మాటల యుద్ధం మొదలైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ముఖ్య నేతలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో చక్రం తిప్పుతున్న విషయం తెలిసిందే. నివురుగప్పిన నిప్పులా ఉన్న వర్గపోరు మరోసారి రాజుకుంటోంది. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వర్సెస్ కోమటిరెడ్డి సోదరులకు జిల్లాలో ఎప్పటి నుంచో వర్గపోరు నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని తాజాగా ఎమ్మెల్సీ, భువనగిరి

- మిగతా 2లో ▶

సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్తా

సూర్యాపేటటౌన్ :

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని జీవీవీ ఫంక్షన్ హాల్‌లో ప్రైవేట్‌స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మంత్రి రావాల్సిఉండగా అత్యవసరంగా మీటింగ్ ఉండడంతో హైదరాబాద్‌కు వెళ్లారని చెప్పారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో మున్సిపల్ ట్యాక్స్ తగ్గించాలన్నారు. అలాగే కరెంట్ బిల్లులు కమర్షియల్ నుంచి డొమెస్టిక్‌గా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ సెక్రటరీ మారం లింగారెడ్డి, యానాల ప్రభాకర్‌రెడ్డి, పులుసు వెంకటేశ్వర్లు, పగడాల ఉపేందర్‌రెడ్డి, ఆర్.ప్రకాశ్‌రెడ్డి, నరేష్, గాలి రమేష్, చీకూరి సాయిక్రిష్ణ సుకవీర్‌రెడ్డి, శ్రీనివాస్‌నాయుడు, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



నిమ్మల శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ట్రస్మా నాయకులు

లోక్‌సభలో నేషనల్ కమిషన్ బిల్లు పెట్టడం సరికాదు

ఆత్మకూర్(సూర్యాపేట) : కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో నేషనల్ కమిషన్ బిల్లు పెట్టడం సరికాదని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కోటాచలం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గతంలో ఉన్న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో కమిషన్ పెట్టడం వల్ల ఇబ్బందులు కగిసే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్ వేయడంవల్ల ఆ కమిటీలో డాక్టర్స్ కాని వారు సభ్యులుగా ఉండే అవకాశముందన్నారు. దీంతోమెడికల్ సమస్యలను సమావేశంలో చర్చించకుండా ఉండే ప్రమాదముందన్నారు. ఆయుష్ డాక్టర్లకు బ్రిడ్జ్ కోర్సు నిర్వహించి అలోపతి డాక్టర్లతో సమానంగా అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం పూనుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వం ఈ విషయమై పునరాలోచించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వైఖరి నిరసనగా.. వైద్యులు అత్యవసర సేవలు మినహా వైద్యసేవలు నిలిపివేసినట్లు తెలిపారు.


మాట్లాడుతున్న డాక్టర్ కోటాచలం

సిఫార్సులను రద్దు చేయాలి : డీటీఎఫ్

సూర్యాపేటటౌన్ : ప్రతి సంవత్సరం పదిశాతం ఫీజులను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పెంచుకోవచ్చంటూ తిరుపతిరావు కమిటీ సిఫారసు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎమ్.దశరథరామారావు అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి తిరుపతిరావు కమిటీ సిఫారసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాక లింగయ్య, సీహెచ్. వెంకటేశ్వర్లు, వేణు, కవిత, బీవీ.రావు, సైదులు, నాగన్న, మధు, వెంకటేశ్వర్లు, ఆరోగ్యమ్మ, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

5నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

మద్దిరాల(తుంగతుర్తి): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో ఈ నెల 5వ తేదీ నుంచి జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ యూత్ ఆర్గనైజర్లు మలిపెద్ది రవీందర్, అజయ్‌కుమార్, నాగెల్లి వినోద్, ఈర్లాల కిరణ్ తెలిపారు. మంగళవారంవారు విలేకరులతో మాట్లాడారు. ఈ క్రీడోత్సవాల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.8016, ద్వితీయ బహుమతిగా రూ.6016, తృతీయ బహుమతిగా రూ.4016 అందిస్తున్నట్లు వివరించారు. వివిధ గ్రామాల క్రికెట్ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కూజ యాదగిరి, వేణుగంటి రామారావు, మారెల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

పలుగూ పార పట్టి..

సూర్యాపేటక్రైం : శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ బిజీబిజీగా ఉండే ఎస్పీ ప్రకాశ్‌జాదవ్ మంగళవారం పలుగూ పార పట్టి పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో శ్రమదానం చేశారు. పోలీస్ పికెట్‌లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వచ్ఛత, శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాలను శుభ్రం చేసి గుంతలు తీసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్వచ్ఛతలో భాగంగా వారంలో ఒక రోజు పోలీసు కార్యాలయంలో పికెట్ నిర్వహించనున్నట్లు చెప్పారు. దీనిద్వారా ఎవరి పనులు వారే స్వతహాగా చేసుకునేతత్వం అలవడుతుందన్నారు.కార్యక్రమంలో ఏఎస్పీ ఇస్మాయిల్, డీఎస్పీ నాగేశ్వర్‌రావు, పేటటౌన్, రూరల్ సీఐలు ప్రవీణ్, శంకర్, రాఘవరావు, శ్రీనివాస్, నర్సింహారావు, పోలీసు సిబ్బంది ఎలు పాల్గొన్నారు.


శ్రమదానం చేస్తున్న పోలీసులు

నేటి నుంచి తరగతులు

సూర్యాపేటటౌన్ : తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ సూర్యాపేటకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అభ్యర్థులకు బుధవారం నుంచి తరగతులు ప్రారంభం కానున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఇతర వివరాలకు స్టడీ సర్కిల్ డైరెక్టర్ సీహెచ్.రాములును సంప్రదించాలని సూచించారు. వివరాలకు సెల్ నంబర్ 9989129935లో సంప్రదించాలని పేర్కొన్నారు.

సీపీఐ జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

మేళ్లచెరువు: ఫిబ్రవరి 18,19 20 తేదీల్లో మేళ్లచెరువు మండలకేంద్రంలో నిర్వహించే సీపీఐ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మేళ్లచెరువు, చింతలపాలెం మండల కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ నెల 4న ఈ మహాసభకు ఆహ్వాన సంఘం కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, సోమగాని మల్లయ్య, అమరబోయిన శ్రీనివాస్, జియాఉద్దీన్, సైదులు, చంద్రయ్య, భూక్యా, కోటిరెడ్డి, అంకూర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గన్నా చంద్రశేఖర్

ప్రజా సమస్యల అధ్యయనానికి శ్రీకారం

మఠంపల్లి(హుజూర్‌నగర్) : మండలంలోని అన్ని గ్రామాలు, దళిత కాలనీలు, తండాలలో టీ - మాస్ ఆధ్వర్యంలో 3 నుంచి జనవరి చివరి వరకు ప్రజా సమస్యలను అధ్యయనం చేయనున్నట్లు టీ- మాస్ జిల్లా కన్వీనర్ ధీరావత్ రవినాయక్ తెలిపారు. మంగళవారం స్థానికంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా శ్రీకారం చుడుతున్నట్లు పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగి న సమావేశంలో పాండునాయక్, బాలు నాయక్, రసమియా, సైదిరెడ్డి, సైదులు, హుస్సేన్, నాగేశ్వరరావు, బాలు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి వర్సెస్ ఉత్తమ్ వర్గం

▶ మొదటి పేజీ తరువాయి

మాజీ ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఘాటైన ఆరోపణలు చేశారు. ఇందుకు ఉదాహరణగా భువనగిరి, మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌లను నియమించే అధికారం పీసీసీ లేదని, ఇక్కడి ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తున్న వారిని కాంగ్రెస్ కార్యకర్తలు గుర్తించవద్దన్నారు. అయితే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే కోమటిరెడ్డి సోదరులకే పీసీసీ సారథ్యం ఇవ్వాలని మరోసారి అధిష్టానాన్ని కోరారు. ఎమ్మెల్సీగా ఉన్న రాజగోపాల్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తారా, ఎమ్మెల్యేగా చేస్తారా అన్న సందిగ్ధం నెలకొన్న సమయంలో తాను మునుగోడు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ఇటీవల చండూర్‌లో జరిగిన బహిరంగ సభలో వెల్లడించారు. ఈమేరకు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు ముమ్మరం చేశారు. మరోవైపు రాజ్యసభ సభ్యుడు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె రజినిని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించారు. ఆమె మునుగోడు అసెంబ్లీకి గత ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో మిత్రపక్షాల పొత్తులో భాగంగా సీపీఐకి మునుగోడు కేటాయించడంతో ఆమె ఇండిపెండెంట్‌గా బరిలోదిగారు. తాజాగా ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి తిరిగి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా మునుగోడులో పావులు కదుపుతున్నారు.

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల

మరోవైపు మునుగోడు నియోజకవర్గంలో పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సభకు పీసీసీ అధ్యక్షుడు నితోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. మునుగోడు నుంచి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి అని ప్రకటించారు. ఈనేపథ్యంలో రాజగోపాల్‌రెడ్డి సైతం అక్కడ పోటీకి దిగారు. రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నియమించారు. ఆనాటి నుంచి ఆయన నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. తాజాగా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను నియమించే అధికారం పీసీసీకి లేదని, వారిని కాంగ్రెస్ కార్యకర్తలు గుర్తించాల్సిన అవసరం లేదని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన ప్రకటన కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.

అప్పట్లో ఇరువర్గాల మధ్య విభేదాల వల్లేనా..?

గత ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా రాజగోపాల్‌రెడ్డి పోటీ చేయగా లోక్‌సభ పరిధిలోకి వచ్చే భువనగిరి, ఆలేరు, మునుగోడు, ఇబ్రహీంపట్నం, జనగామ, తుంగతుర్తి, నకిరేకల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ఓటమి పాలయ్యారు. అప్పట్లో ఎంపీ రాజగోపాల్‌రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థుల మధ్యన ఉన్న విభేదాలే వారి ఓటమికి కారణమని పరిశీలకులు భావించారు. అయితే బలహీనమైన అభ్యర్థులను పెట్టడం వల్లే అప్పటి ఎన్నికల్లో తనతోపాటు కాంగ్రెస్ అభ్యర్థులంతా ఓటమిపాలయ్యారని రాజగోపాల్‌రెడ్డి ఆరోపిస్తున్నారు. ఈసారి గెలుపు గుర్రాల కోసం సర్వే నిర్వహిస్తున్నామని ఉగాది నాటికి గెలిచే సత్తా ఉన్న ఏడుగురు అభ్యర్థుల పేర్లను కోమటిరెడ్డి సోదరులు ప్రకటిస్తారని ఆయన వెల్లడించడం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర సంచలనం రేపుతుంది. విభేదాలకు పరస్పర విరుద్ధ అభిప్రాయాలకు నిలయమైన కాంగ్రెస్ పార్టీ తాజా పరిస్థితులు మరో ఏడాదిలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో పార్టీలో నెలకొన్న గ్రూపు తగాదాలు ఎవరికి లబ్ధి చేకూరుస్తాయో ముమ్ముందు వేచి చూడాల్సిందే.

అనర్హత వేటు..!

▶ మొదటి పేజీ తరువాయి

ఎన్నికల్లో పోటీచేయడానికి వీలు లేదని ఈసీ నిర్ణయించింది. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల ఈసీకి లెక్కలు చూపగా ఓడిన అభ్యర్థులు లెక్కలు చూపడానికి ముందుకు రాలేదు. ఫలితంగా మూడేళ్లపాటు అనర్హతవేటు పడింది. అనర్హత వేటు పడిన వారిలో ఎంపీటీసీ అభ్యర్థులు 63 మంది, జెడ్పీటీసీ అభ్యర్థులు 55 మంది, మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు సూర్యాపేట మున్సిపాలిటీలో 21 మంది, కోదాడ మున్సిపాలిటీలో 28 మంది ఉన్నారు.

వేటు పడిన నేతల్లో కలవరం

ప్రస్తుతం వేటు పడిన నేతలు వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధ పడుతున్నట్లు సమాచారం. ఈ సమయంలో ఎన్నికల కమిషన్ వేటు నిర్ణయం తీసుకోవడంతో వారి ఆశలు ఆవిరయ్యాయి. 2013–14 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఫలితాలు వెలువడిన 45 రోజుల్లో ఎన్నికల సందర్భంగా ప్రచారానికి చేసిన ఖర్చు వివరాలను ఎన్నికల సంఘానికి అందించవలసి ఉంటుంది. అయితే ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులు లెక్క చూపకపోవడంతో గత కొద్ది రోజుల క్రితం ఈసీ నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందిన 24 రోజుల్లో వివరణ ఇవ్వాలని ఈసీ తెలిపింది. అయితే నోటీసులు అందుకొని వివరణ ఇవ్వని, ఎక్కువ ఖర్చు చేసిన అభ్యర్థులపై వేటు వేసింది. దీంతో వచ్చే ఎన్నికల్లో పోటీచేద్దామనుకున్న వారికి నిరాశే మిగిలింది.

సర్పంచ్, వార్డు మెంబర్ల విషయంపై లేని స్పష్టత

జిల్లా పంచాయతీ అధికారులు మాత్రం 2013 ఎన్నికల్లో పోటీ చేసిన సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికల ఖర్చు విషయంలో స్పష్టత ఇవ్వడం లేదు. ఈసీ నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని పంచాయతీ అధికారులు చెబుతున్నారు. కానీ ఉమ్మడి జిల్లాలోనే ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల ఖర్చు వివరాలను ఎన్నికల కమిషన్‌కు పంపినట్లు సమాచారం, ఓడిన అభ్యర్థులపై మాత్రం స్పష్టత లేదు. ఎన్నికల కమిషన్ నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదని తెలుస్తున్నది. దీని ప్రకారం చూస్తే ఎన్నికల ఖర్చు చూపని ఓడిన సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులపై చర్యలు తీసుకునేలా కనబడటం లేదు.

అత్తపై అల్లుడి హత్యాయత్నం

- బ్లేడ్‌తో గొంతు కోసిన ఘనుడు
- 13నెలల చిన్నారికి ఎలుకల మందు తాపించి.. తానూ తాగిన వైనం


గొంతుకు గాయమైన లక్ష్మి

చింతలపాలెం (హుజూర్‌నగర్) :

కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ అల్లుడు అత్తతో గొడవ పడ్డాడు. కోపోద్రిక్తుడైన అతను బ్లేడ్‌తో అత్త గొంతు కోశాడు. అంతకుముందు తన 13 నెలల కూతురికి ఎలుకల మందు తాపాడు. తనూ తాగాడు. ఈ సంఘటన మండలంలోని తమ్మారంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గరిడేపల్లి మండలం గానుగబండకు చెందిన చిల్లా నర్సింహారావు కొన్నేళ్లుగా తమ్మారంలో నివాసం ఉంటున్నాడు. తమ్మారం గ్రామానికి చెందిన అమెర సైదులు, లక్ష్మి కూతురు లావణ్యను ఇచ్చి ఆరేళ్ల క్రితం వివాహం చేశారు. కొద్దిరోజులు తమ్మారంలోనే వారు కాపురం ఉన్నారు. ఇటీవల మేళ్లచెరువులోని ఓ సిమెంట్ పరిశ్రమలో ఉద్యోగం చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు. రెండురోజుల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో లావణ్య తల్లిగారింటికి తమ్మారం వచ్చింది. మంగళవారం తమ్మారం వచ్చిన నర్సింహారావు తన వెంట తెచ్చుకున్న ఎలుకల మందును తన 13 నెలల కూతురికి పాలడబ్బాలో కలిపి తాపాడు. తర్వాత తనూ తాగాడు. గమనించిన లావణ్య చిన్నారిని స్థానిక ఆర్‌ఎంపీ వద్దకు తీసుకెళ్లింది. ఆ తర్వాత నర్సింహారావు అత్త లక్ష్మితో గొడవ పడ్డాడు. ఈ క్రమంలో కోపోద్రిక్తుడైన నర్సింహారావు బ్లేడ్‌తో అత్త గొంతు కోశాడు. మెడ నరంతెగి తీవ్ర రక్తస్రావమైంది. స్థానికులు గమనించి వెంటనే 108లో హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కోదాడలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. పాపను కూడా కోదాడకు తరలించారు. ఇరువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. అక్కడి నుంచి పారిపోయిన నర్సింహారావును పోలీసులు పట్టుకుని చికిత్స నిమిత్తం హుజూర్‌నగర్ ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు సందర్శించి వివరాలు సేకరించారు. ఈ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పరమేష్ తెలిపారు.

గాయపడిన యువకుడి మృతి


మృతిచెందిన శ్రీకాంత్

చిట్యాల (నకిరేకల్) : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న ఓ యువకుడు పరిస్థితి విషమించి మంగళవారం మృతిచెందాడు. చిట్యాల ఏఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని అంబర్‌పేటకు చెందిన దేవరప్పల శ్రీకాంత్(22) బైక్‌పై గుంటూరు వెళ్లి తిరుగు ప్రయాణంలో సోమవారం తెల్లవారుజామున మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దకు రాగానే అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టాడు. ప్రమాదంలో శ్రీకాంత్ తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

డిండి (దేవరకొండ) : విద్యుదాఘాతంతో మహిళ మృతిచెందింది. ఈ సంఘటన మండల పరిధిలోని గోనబోయినపల్లి గ్రామపంచాయతీ ఆవాసం దేవత్‌పల్లితండాలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. తండాకు చెందిన రామావత్ పార్వతి(40) సోమవారం రాత్రి తన ఇంట్లో టీవీని ఆన్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందింది. ఈ ఘటనపై తమకెలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు..


మృతి చెందిన భిక్షం

చిట్యాల (నకిరేకల్) : తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతిచెందాడు. ఈ సంఘటన మండల పరిధిలోని పెద్దకాపర్తి శివారులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్‌ఐ వి.బాల్‌గోపాల్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వడ్డగాని భిక్షం(54) కల్లు గీసేందుకు గ్రామ శివారులో తాటిచెట్టు ఎక్కాడు. కల్లు గీసే క్రమంలో అదుపుతప్పి కింద పడ్డాడు. దీంతో భిక్షం అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రైస్‌మిల్లులో ప్రమాదవశాత్తు మహిళ దుర్మరణం

నార్కట్‌పల్లి (నకిరేకల్) : రైస్ మిల్లులో పట్టాతగిలి మహిళ దుర్మరణం పాలైంది. ఈ సంఘటన మండలంలోని తొండలవాయి గ్రామపంచాయతీ పరిధిలో జావిగూడెంలోని మిల్లులో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తొండలవాయి గ్రామానికి చెందిన నక్క లక్ష్మమ్మ(40) భర్త 12 సంవత్సరాల క్రితం మృతిచెందాడు. తన కూతురు, కుమారుడిని పోషించేందుకు ఆమె స్థానిక రైస్ మిల్లులో ఏడాదిగా పని చేస్తోంది. మంగళవారం మిల్లులో పనికి వెళ్లిన లక్ష్మమ్మకు ప్రమాదవశాత్తు పట్టా తగిలి కిందపడిపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కామినేనికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ గోవర్ధన్ తెలిపారు.

ఆత్మహత్యకు యత్నించిన వివాహిత మృతి..

నార్కట్‌పల్లి (నకిరేకల్) : ఆత్మహత్యకు యత్నించిన వివాహిత పరిస్థితి విషమించి మంగళవారం మృతిచెందింది. వివరాల ప్రకారం.. మండలంలోని బి.వెల్లంల గ్రామానికి చెందిన దామెర లక్ష్మమ్మ (23) భర్త వెంకన్న మద్యానికి బానిసయ్యాడు. మద్యం అలవాటు మనుకోవాలని లక్ష్మమ్మ వెంకన్నను కోరడంతో సోమవారం ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. లక్ష్మమ్మ తీవ్ర మనస్తాపన చెంది కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. వెంటనే చికిత్స నిమితం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ గోవర్ధన్ తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

నల్లగొండ క్రైం : జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాలబావిలో పేకాటాడుతున్న ఏడుగురిని రూరల్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.10వేలు, 7 బైకులు, 8 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ రాములు తెలిపారు.

ఎడమకాల్వలో యువకుడి గల్లంతు

- నూతన సంవత్సర వేడుకల్లో విషాదం


మహ్మద్ అనాజ్ (ఫైల్)

మిర్యాలగూడ అర్బన్ : స్నేహితులతో సరదాగా ఎడమకాల్వలో ఈత కొట్టడానికి వెళ్లిన యువకుడు గల్లంతయ్యాడు. ఈ సంఘటన మంగళవారం వేములపల్లి వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఇస్లాంపురకు చెందిన అన్వర్‌పాషా కుమారుడు మహ్మద్ అనాజ్(18) పట్టణంలోని అరవింద జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. నూతన సంవత్సర వేడుకల్లో ఆనందంగా గడిపిన అనాజ్ సోమవారం కళాశాలకు సెలవు కావడంతో వేములపల్లి మండలం గోగువారిగూడెంలోని తన స్నేహితుడు ఉదయ్‌ను కలవడానికి మరో ఇద్దరు స్నేహితులు సందీప్, ప్రదీప్‌తో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్లారు. ముగ్గురు కలిసి ఈత కొట్టేందుకు కాల్వలోకి దిగారు. ఈ క్రమంలో అనాజ్ ప్రమాదవశాత్తు కొట్టుకపోయాడు. అటుగా వెళుతున్న ఓ వ్యక్తి గమనించి అనాజ్‌ను కాపాడడానికి యత్నించి.. ఫలించలేదని సమాచారం. ఈ విషయాన్ని ఎవరికీ చెప్పకుండా స్నేహితులు భయంతో ఇంటికి చేరుకున్నారు.

పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు..

సోమవారం మధ్యాహ్నం వెళ్లిన అనాజ్ రెండురోజులైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో మంగళవారం ఉదయం అనాజ్ తండ్రి అన్వర్‌పాషా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా కాల్వ కట్టపై ద్విచక్రవాహనం ఉన్న విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దాని ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు అనాజ్ స్నేహితులను ప్రశ్నించగా జరిగిన విషయాన్ని వివరించారు. దీంతో కాల్వలో గల్లంతైన అనాజ్‌కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వన్‌టౌన్ ఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

నమ్మించి రూ.2లక్షల అపహరణ

నూతనకల్ (తుంగతుర్తి) : నమ్మించి రూ.2లక్షల అపహరించుకెళ్లిన సంఘటన మండల పరిధిలోని గుండ్లసింగారం శివారులో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్‌ఐ ఎం.లింగం తెలిపిన వివరాల ప్రకారం.. అవసరం కొద్ది నర్సయ్య రూ.2లక్షలు తీసుకుని పోలుమళ్ల క్రాస్ రోడ్డు వద్ద ఆటోలో నూతనకల్‌లో దిగాడు. ఆటో దిగిన వెంటనే మోటార్‌సైకిల్‌పై గుర్తు తెలియని వ్యక్తి వచ్చి మాటల్లోకి దించాడు. నేను సూర్యాపేటకు వెళ్తున్నాను వస్తావా అని అడిగి.. మోటర్ సైకిల్ ఎక్కించుకున్నాడు. గుండ్లసింగారం శివారులోని పాలేరు వాగు వద్దకు వెళ్లి కల్లుతాగుదామని చెప్పడంతో ఇద్దరు కలిసి కల్లుతాగేందుకు వెళ్తున్న సమయంలో నర్సయ్య చేతిసంచిలోని రూ.2లక్షలు ఉన్న సంచిని గుంజుకుని ఆ వ్యక్తి పరారయ్యాడు. బాధితుడు నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

తాతామనుమడిపై దాడి


బాధితుడు మల్లయ్య

చౌటుప్పల్ (మునుగోడు) : తాతా మనుమడిపై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. ఇరువురిని చెట్టుకు కట్టేసి కొట్టారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన గ్రామానికి వెళ్లి ఇరువర్గాలకు నచ్చజెప్పి శాంతింపజేశారు. ఈ సంఘటన మండలంలోని తంగడపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చిత్రాల మల్లయ్య(70)కి ముగ్గురు కుమారులు. రెండో కుమారుడి మొదటి కొడుకు సురేష్(17) ఇంటర్ చదువుతున్నాడు. తాతవద్దనే ఉంటుంటాడు. గత రాత్రి పదిన్నర గంటల సమయంలో సమీపంలోని బొల్లమోని జంగయ్య ఇంట్లోకి ప్రవేశించాడు. వారి బాత్‌రూమ్‌లోకి వెళ్లి ఆయన కోడలుకు చెందిన లోదుస్తులను తీసుకెళ్లేందుకు యత్నించాడు. అలికిడికి జంగయ్య కుటుంబ సభ్యులు మేల్కొని చూసేసరికి సురేష్ చేతిలో లంగా ఉండడంతో షాక్‌కు గురయ్యారు. ఎందుకు తీసుకెళ్తున్నావని ప్రశ్నించారు. తనకేమీ తెలియదని.. తన తాత తీసుకురమ్మన్నాడని చెప్పి అక్కడి నుంచి పారిపోయాడు. విషయాన్ని జంగయ్య కుటుంబ సభ్యులు పక్కింటి వాళ్లకు చెప్పారు. విషయం ఆ నోటా.. ఈ నోటా ఊరంతా పాకింది. వెంటనే పెద్దఎత్తున అక్కడకు వచ్చిన గ్రామస్తులు మంత్రాలు చేస్తున్నారనే నెపంతో తాతా మనుమడిని చెట్టుకు కట్టేసి కొట్టారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన గ్రామానికి చేరుకున్నారు. ఇరు వర్గాలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు.

నిజాన్ని రాబట్టిన పోలీసులు..!

ఈ విషయమై ఏసీపీ రామోజు రమేష్, సీఐ నవీన్‌కుమార్ సురేష్‌ను మందలించి వాస్తవాన్ని రాబట్టినట్లు సమాచారం. బాత్‌రూం నుంచి లోదుస్తువు ఎందుకు తీసుకువెళ్లావని ప్రశ్నించినప్పుడు ఆ యువకుడు చెప్పిన సమాధానంతో పోలీసులు నిర్ఘాంతపోయినట్లు తెలిసింది. తన తాత తీసుకురమ్మనలేదని తానే తీసుకెళ్లినట్లు చెప్పాడు. తనకు ఓ వింత అలవాటు ఉందని ఒప్పుకున్నాడు. కాగా ఈ విషయంలో ఇరువర్గాల నుంచి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు చెప్పారు. సురేష్ గతేడాది సైతం ఈ విధంగానే వ్యవహరించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు.

యువకుల మధ్య ఘర్షణ..

- రాడ్లు, కత్తులతో ఇళ్లపై దాడికి యత్నం


వివరాలు తెలుసుకుంటున్న సీఐ శివశంకర్

సూర్యాపేట క్రైం : జనవరి ఒకటిన యువకుల మధ్య ఘర్షణ చిలికిచిలికి గాలివానలా మారి ఇళ్లపై దాడిచేసేలా దారితీసింది. వివరాల్లోకి వెళ్తే.. సూర్యాపేటలో జనవరి 1న స్థానిక బృందావన్ బార్‌లో రాజీవ్‌నగర్‌కు చెందిన సుమారు ఆరుగురు యువకులు మద్యం సేవిస్తున్నారు. అదే సమయంలో గౌండ్లబజార్‌కు చెందిన యువకులు అనిల్, వెంకన్న, గోవర్ధన్, నాగరాజు బార్‌లోకి వెళ్లారు. బార్‌లో సీసాలు పగులగొట్టి ఉండడంతో అనిల్, వెంకన్న, గోవర్ధన్, నాగారాజును పగులగొట్టిన సీసాలు తీయాలంటూ రాజీవ్‌నగర్‌కు చెందిన యువకులు దబాయించారు. తాము సీసాలు పగులగొట్టలేదని వారు చెప్పారు. అయినా వినిపించుకోకుండా వారిపై దాడిచేశారు. అప్పటికే బార్ సిబ్బంది వారికి సర్దిచెప్పి ఇళ్లకు పంపారు. తిరిగి మంగళవారం ఉదయం రాజీవ్‌నగర్‌కు చెందిన గొడవ చేసిన యువకులతో పాటుమరో 60 మంది యువకులు కత్తులు, రాడ్లతో గౌండ్లబజారులో నివసిస్తున్న మహేష్, అనిల్ ఇళ్లతో పాటు ఇతర ఇళ్లపై దాడికి దిగారు. ఆ సమయంలో యువకులు ఎవరూ లేకపోవడంతో.. ఇళ్లపైదాడి ఏంటని మహిళలు ఎదురుతిరిగారు. దీంతో వారు మహిళలపై దాడికి యత్నించారు. చేసేదేమీలేక సుమారు 30 మంది మహిళలు పట్టణ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని విషయాన్ని పోలీసులకు చెప్పారు. సీఐ శివశంకర్ ఘటనా స్థలానికి చేరుకుని జరిగిన సంఘటనపై ఆరా తీశారు. పూర్తి విచారణ చేపట్టి ఇళ్లపై దాడికి యత్నించిన వారిని పట్టుకొని కేసు నమోదు చేస్తామని వారికి సీఐ సర్దిచెప్పారు.

కేసు నమోదు..

పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన యువకులు గౌతమ్, ప్రభు, పృథ్వీ, కృష్ణ, అఖిల్‌పై మంగళవారం సూర్యాపేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గౌండ్ల బజార్‌కు చెందిన అనిల్, వెంకన్న, నాగరాజు, గోవర్ధన్‌పై చేయి చేసుకున్న ఘటనలో బాధితుడు అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ జానికిరాములు తెలిపారు. దే విధంగా మంగళవారం ఉదయం గౌండ్లబజారులోని పలు గృహాల్లోకి వెళ్లి మహిళలపై దాడికి దిగేందుకు యత్నించడమే కాకుండా.. దుర్భాషలాడడంతో కాలనీ మహిళలు ఇచ్చిన ఫిర్యాదును కూడా స్వీకరించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వేచే అవకాశం ఉంది.

నల్లగొండ వాతావరణం

గరిష్టం కనిష్టం
29.4°/15.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్‌కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్‌నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

బుల్లితెర W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్ట్రైక్‌ఫ్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3




హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు –ఖాళీ లేవు
రూ.50 గదులు –05 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు –20 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు –ఖాళీ లేవు

సేవలు
సహస్ర దీపాలంకరణ –ఖాళీ లేవు
వసంతోత్సవం –ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం –ఖాళీ లేవు
బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



యాదాద్రి సమాచారం

- ఉదయం 4 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 4గంటల నుంచి 4:30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 5:00 గంటల నుంచి 6:00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 6:00 గంటల నుంచి 7:15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12:00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- మధ్యాహ్నం 3:00 గంటల నుంచి 4 :00 గంటల వరకు ఆలయం మూసివేత.
- సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 8:15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8:15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ధ్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు :** ఉదయం 8:30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం , 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



అతిగా వాడితే అనర్థమే..

- వరిలో ఎరువుల యాజమాన్యం పాటించాలి
- మిర్యాలగూడ ఏఓ జయప్రద సూచనలు



మిర్యాలగూడ రూరల్ : ఉమ్మడి జిల్లాలో నాగార్జునసాగర్, మూసీనది ఆయకట్టు, చిన్ననీటి వనరులైన చెరువులు, లిఫ్టులు, బావులు, బోరుబావుల కింద రబీ సీజన్‌లో రైతులు ఎక్కువగా వరి సాగు చేశారు. వరి సాగులో సింహభాగం రసాయనిక ఎరువులకు ఖర్చు చేస్తారు. ఎరువుల పైరును, భూసారాన్ని బట్టి ఎరువులు వాడాల్సి ఉంటుంది. కాగా రైతులు ఎరువులను అవగాహన లోపంతో అవసరానికన్నా మించి వాడి నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో ఏ పైరుకు ఎంత మోతాదు ఎరువులు వాడాలో మిర్యాలగూడ వ్యవసాయ అధికారి వై. జయప్రద సూచించారు. సలహాలు , సూచనలు ఆమె మాటల్లోనే..

రైతులు వరి సాగు కోసం పెట్టే పెట్టుబడిలో ఎక్కువ శాతం రసాయనిక ఎరువులకే వెచ్చిస్తున్నారు. దీంతో ఖర్చు పెరగడంతో పాటు నేల ఆరోగ్యం క్షీణిస్తుందని వ్యవసాయశాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. రబీ వరి పంటకు ఎకరాకు 24 కిలోల భాస్వరం అవసరం. ఈ మోతాదు అందించడానికి ఒక బస్తా డీఏపీ ఎరువు దమ్ములో వేస్తే సరిపోతుంది. కానీ రైతులు నేల సారంతో సంబంధం లేకుండా ఎకరానికి రెండు నుంచి నాలుగు బస్తాల డీఏపీని దమ్ములోనే కాకుండా పై పాటుగా కూడా వేస్తున్నారు. ఫలితంగా రసాయనిక ఎరువులకు రూ.ఐదు నుంచి ఆరువేలు ఖర్చు చేస్తున్నారు. రసాయనిక ఎరువులు అధికంగా వేయడం వల్ల నేల ఉత్పాదకశక్తి కోల్పోయి, నిర్జీవమై సాగుకు పనికి రాకుండా పోయే ప్రమాదం ఉంది. సిఫారసు చేసిన ఎరువుల మోతాదును ఏ రూపంలో, ఏ సమయంలో వేయాలనే దానిపై రైతులకు అవగాహన అవసరం.



రబీ వరి పంటకు ఎకరానికి 48 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం, 16 కిలోల పొటాష్ అవసరం. ఈ మోతాదు అందించడానికి సూటి ఎరువులు లేదా కాంప్లెక్స్ ఎరువులు వాడవచ్చు. ప్రస్తుతం వరి పండించే రైతులు డీఏపీ, 20–20–0, 12–32,16 లాంటి కాంప్లెక్స్ ఎరువులను ఎక్కువగా వాడుతున్నారు. అందువల్ల ఏరూపంలో వేస్తే, ఏ మోతాదులో వేయాలనేది రైతులు తెలుసుకోవాలి. సిఫారసు చేసిన 48 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం, 16కిలోల పొటాష్ సూటి ఎరువులు యూరియా, సూపర్ పాస్ఫేట్, ఎంఓపీ రూపంలో వేస్తే ఎకరాకు 100 కిలోల యూరియా, 150 కిలోల సూపర్ పాస్ఫేట్, 30 కిలోల ఎంఓపీ అవసరం. సిఫారసు చేసిన వంద కిలోల యూరియా 30 కిలోల దమ్ములోను, 30 కిలోలు దబ్బు వేసే సమయంలో, మిగిలిన 40 కిలోలు అంకురం దశలో వేయాలి. 150 కిలోల సూపర్ పాస్ఫేట్‌ను దమ్ములో వేయాలి. 30కిలోల ఎంఓపీని దుక్కిలో, 15 కిలోలు అంకురం దశలో వేయాలి.



వరి నాట్లు వేస్తున్న మహిళలు

డీఏపీ రూపంలో..

సిఫారసు చేసిన ఎరువులను డీఏపీ రూపంలో వేస్తే 60 కిలోల డీఏపీ, 85 కిలోల యూరియా, 30 కిలోల ఎంఓపీ అవసరం. ఇందులో 50 కిలోల డీఏపీ, 25 కిలోల యూరియా, 15 కిలోల ఎంఓపీ దమ్ములో వేయాలి. మిగిలిన అన్ని ఎరువులు కలిపి అంకుర దశలో వేయాలి.

కాంప్లెక్స్ ఎరువులు

అదేవిధంగా ఎరువులను 20–20–0 కాంప్లెక్స్ ఎరువులను వేసినట్లయితే వంద కిలోల 20–20–0 ను, 60 కిలోల యూరియా, 30 ఎంఓపీలు అవసరం. వంద కిలోల 20–20–0, 15 కిలో ఎంఓపీలను దమ్ముల్లో వేసుకోవాలి. 30 కిలోల యూరియా దమ్ము చేసే దశలో, 30 కిలోల యూరియా. 15 కిలోల ఎంఓపీలను కలిపి అంకుర దశలో వేసుకోవాలి. కాంప్లెక్స్ ఎరువుల్లో రెండు, మూడు రకాలు కలిపి ఉంటాయి. పై కాంప్లెక్స్ ఎరువులైన డీఏపీ, 20–20–0, 12–32–16 ఎరువులను వేయవద్దు. పై అన్ని రకాల ఎరువులను పోలిస్తే సూటి ఎరువులైన సూపర్ పాస్ఫేట్, యూరియా, ఎంఓపీ రూపంలో వేస్తే ఎరువులపై ఖర్చు తగ్గించుకోవచ్చు. అంతే కాకుండా భాస్వరాన్ని సూపర్ పాస్ఫేట్ రూపంలో వేయడం వల్ల కాల్షియం, గంధంకం కూడా మొక్కలకు అందుతుంది. సిఫారసు చేసిన రసాయనిక ఎరువులతో పాటు ఎకరానికి నాలుగు టన్నుల సేంద్రియ ఎరువులను వేసుకోవాలి.



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
రూ.160	రూ.180

భవిష్యం

మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.



మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.

కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు



తాళ్లగడ్డ : సూర్యాపేట పట్టణంలోని పీఎస్సార్‌సెంటర్‌లో గల పుల్లారెడ్డిచెరువులో చెత్తాచెదారం పేరుకుపోయింది. చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించాలి.

– రాహుల్, సూర్యాపేట

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 99128 59928

అధ్వానదారులు

- గుంతలమయంగా గ్రామీణ రోడ్లు
- సంవత్సరాలు గడుస్తున్నా.. బీటీకి నోచుకోని దుస్థితి
- పట్టించుకోని అధికారులు, పాలకులు
- అవస్థలు పడుతున్న పల్లెజనం

చివ్వెంల :

మండలంలోని గ్రామీణ రోడ్లు గుంతలమయమై అధ్వానంగా మారాయి. ఈ రోడ్లు వానాకాలంలో బురదతో దర్శనమిస్తుండగా.. ఎండాకాలంలో దుమ్ము కొట్టాడుతున్నాయి. మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మారుస్తామని హామీలిచ్చిన పాలకుల మాటలు నీటి మూటలుగా మారుతున్నాయి. ఫలితంగా వాహనదారులకు ప్రయాణికులకు ప్రయాణ కష్టాలు తప్పడం లేదు.

ఎన్నో ఏళ్లుగా మట్టిరోడ్లే గతి !

మండలంలోని చాలా గ్రామాలు, ఆవాసాలకు ఎన్నో ఏళ్లుగా మట్టిరోడ్లే (డొంకదారులు) దిక్కవుతున్నాయి. ముఖ్యంగా మొగ్గయ్యగూడెం, గాయంవారిగూడెం, పాశ్యానాయక్‌తండా, పందిబండతండా, రాజుతండా, మల్యాతండా, బడితండా, వస్రాంతండా, రామకోటితండా, బీబిగూడెం గ్రామాల రోడ్లు అధ్వానంగా మారాయి. బీటీరోడ్లు లేక ఆర్టీసీ బస్సులు కూడా నడవడం లేదు. ప్రస్తుత వర్షాలకు రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. దీంతో ప్రైవేట్ వాహనాలు కూడా గ్రామాల్లోకి రావడం లేదని, సూర్యాపేటకు వెళ్లి సరుకులు తెచ్చుకోవాలంటే చాలా కష్టంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం రోడ్ల మరమ్మతులకు రూ.కోట్లు వెచ్చిస్తున్నట్లు చెపుతున్నా.. ఆ నిధులు ఏమవుతున్నాయో గానీ తమ గ్రామాల రోడ్లు మాత్రం బీటీకి నోచుకోవడం కాదుకదా..కనీసం మరమ్మతులు చేయడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అధ్వాన రోడ్లను బీటీగా మార్చేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు.



చివ్వెంల నుంచి రాజుతండాకు వెళ్లే రోడ్డు దుస్థితి

ప్రయాణం నరకయాతన



మట్టిరోడ్లపై ప్రయాణం నరకయాతనంగా మారింది. వర్షాల సమయంలో రోడ్డు మొత్తం బురదమయంగా మారింది. నడిచే వీలుండదు. ప్రైవేట్ వాహనాలు రావాలంటే అదనపు చార్జీలు ఇవ్వాల్సి వస్తుంది. మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలి.

– ధరావత్ బుజ్యా, రాజుతండా

ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చాం

గ్రామీణ ప్రాంతాలకు బీటీ రోడ్లు వేయాలని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చాం. ఆయా గ్రామాలకు కావాల్సిన నిధులకు సంబంధించి ఎస్టిమేషన్ వేసి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే వెంటనే రోడ్లకు బీటీ వేయిస్తాం.

– రమావత్ గోపి, పీఆర్‌ఏఈ

న్యూస్ బాక్స్

జీ షాపింగ్ మాల్ డైరీల పంపిణీ



డైరీలను పంచుతున్న జీషాపింగ్‌మాల్ యాజమాన్యం

సూర్యాపేట : జీ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని 2వ వార్డులో డైరీల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. జీషాపింగ్ మాల్ ప్రొప్రైటర్ గండూరి కృపాకర్, వార్డు కౌన్సిలర్ పావనికృపాకర్‌లు ఇంటింటికి తిరుగుతూ జీషాపింగ్‌మాల్ డైరీలను పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీషాపింగ్‌మాల్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ వార్డు శాఖ అధ్యక్షుడు కుక్కడపు సాలయ్య, ప్రధాన కార్యదర్శి గోపగాని రమేష్, నాయకులు శ్రీనివాస్, భద్రం, వెంకటేష్, సుధాకర్, సందీప్ పాల్గొన్నారు.

ప్రార్థన సభ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ నాయకులు

సూర్యాపేట : జనవరి 5న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగే ప్రార్థన సభ పోస్టర్‌ను మంగళవారం స్థానిక గాంధీపార్కులో జిల్లా పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ బంగారు తెలంగాణ, భారతదేశ అభివృద్ధి కోసం పదిలక్షల మందితో ప్రార్థన నిర్వహిస్తున్నామని దీనికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ తండు శ్రీనివాస్, క్రిస్టియన్ నేతలు పూర్ణశ్రీకాంత్, గోవర్ధన్, ఏలియరాజు, దానియేలు, శామ్యూల్ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం : మల్లు



సమావేశంలో మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

సూర్యాపేటరూరల్ : టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని టీమాస్ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు మల్లు నాగార్జున్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో చెరుకు సత్యం అధ్యక్షతన జరిగిన టీమాస్ ఫోరం సూర్యాపేట మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 90 శాతంకుపైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీలు అభివృద్ధికై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. టీమాస్ ఫోరం ఉద్యమ కార్యాచరణలో భాగంగా 2 నుంచి 10 వరకు గ్రామసర్వేలు కమిటీలు వేయడం, 16నుంచి 19 వరకు తహసీల్దార్ కార్యాలయం రిలే దీక్షలు, 22న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంకేఎంకేఎస్ రాష్ట్రకమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, ఎంబీసీ నాయకులు చెరుకు సత్యం, రైతు సంఘం నాయకులు మందడి రాంరెడ్డి, సత్యనారాయణరెడ్డి, రజిత, కేశవరెడ్డి, మహిళా సంఘం నాయకులు సైదమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు పి.జానయ్య, గౌని రమేష్‌గౌడ్, పొదిల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

భానుపురి : సూర్యాపేట పట్టణంలోని మహాత్మా జ్యోతిరాబాపూలే విగ్రహం వద్ద బుధవారం నిర్వహించనున్న సావిత్రిబాయి పూలే 187వ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చలమల్ల నర్సింహ, ప్రధాన కార్యదర్శి సట్టు నాగయ్య మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. వివిధ కుల, మహిళా, విద్యార్థి, ఉద్యోగ, సంఘాల నేతలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

'మహాగర్జన'ను విజయవంతం చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : మత్స్యకార్మికుల సంక్షేమ సామాజిక అభివృద్ధికి జనవరి 5న శంషాబాద్‌లో నిర్వహించే మత్స్యకార్మిక మహాగర్జన సభను విజయవంతం చేయాలని మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేకనబోయిన శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో ఛలో శంషాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి వచ్చే బడ్జెట్‌లో రూ.3వేల కోట్లు కేటాయించాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి రూ.3వేల వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల నాయకులు మల్లు నాగార్జున్‌రెడ్డి, మానక ఎల్లయ్య, అంజయ్య, తీగల భిక్షం, నర్సింహ, భిక్షం, పుల్లయ్య పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

రోడ్లపై పార్కింగ్‌ను నియంత్రించాలి



దురాజ్‌పల్లి : పట్టణంలోని చాలా వీధుల్లో గల దుకాణాల ఎదుట వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్కు అంతరాయం కలగడమే కాకుండా ప్రమాదాలు జరుగుతున్నాయి. వైన్స్‌ల ముందు కూడా రోడ్లపైనే ఆపుతున్నారు. రోడ్లపై పార్కింగ్‌ను నియంత్రించాలి.

-ముల్కలపల్లి రాములు, సీపీఎం నేత

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

బుధవారం । జనవరి । 3 । 2018 సాక్షి

ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నర్సిరెడ్డి



నల్లగొండ టూటౌన్ : తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నల్లగొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మందడి నర్సిరెడ్డి ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన సంఘం రాష్ట్ర సమావేశంలో నర్సిరెడ్డిని ఎన్నుకున్నారు. ప్రస్తుతం ఆయన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల డీఐఈఓ హన్మంతరావు, ప్రతీక్ కాలేజీ బాలుర, ఒకేషనల్ కళాశాలల ప్రిన్సిపాళ్లు నరేందర్‌కుమార్, గట్టుపల్లి అశోక్‌రెడ్డిలు అభినందనలు తెలిపారు.

ఆంజనేయులుకు ఓయూ డాక్టరేట్

ఎంజీయు (నల్లగొండ రూరల్) : జియాలజీ విభాగంలో మల్లికంటి ఆంజనేయులకు ఓయూ డాక్టరేట్ లభించింది. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో జియాలజీ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న ఆంజనేయులు ఉస్మానియా యూనివర్సిటీ జియాలజీ విభాగంలో ప్రొఫెసర్ పాండురంగారెడ్డి, నర్సింహారెడ్డి పర్యవేక్షణలో పెట్రాలాజికల్, జియో కెమికల్, స్టడీస్ ఆఫ్ ప్రిక్రేంబియన్ గ్రానిటాయిడ్స్, ఆసోసియేటెడ్ మాఫిక్ రాక్స్ ఫ్రమ్ కట్టంగూరు–నకిరేకల్ ఏరియా ఆఫ్‌ది నల్లగొండ జిల్లా అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ లభించింది. త్రిపురారం మండలం గుర్రంపల్లి అన్నారానికి చెందిన ఆంజనేయులకు డాక్టరేట్ రావడం పట్ల యూనివర్సిటీ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

నిండువెన్నెల జాబిలి..



ఆకాశ వీధిలో నెలరాజు మంగళవారం రాత్రి అబ్బురపరిచాడు. నిండు పౌర్ణమిన అత్యంత ప్రకాశవంతంగా వెలుగుతూ రోజువారి కంటే పెద్ద పరిమాణంలో కనిపించి ప్రజలను కనివిందు చేశాడు. ఈ దృశ్యం భువనగిరి పట్టణంలో 'సాక్షి' కెమెరాకు చిక్కింది.

– కొల్లోజు శివ, సాక్షి ఫొటోగ్రాఫర్, యాదాద్రిభువనగిరి

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో జిల్లా జట్టు



ఖమ్మంస్పోర్ట్స్: రాష్ట్ర స్థాయి సీనియర్ పురుషులు, మహిళల బాస్కెట్ బాల్ పోటీలు మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రారంభమయ్యాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొంది. తొలిరోజు రంగారెడ్డి–నల్లగొండపై 85–48 తేడాతో విజయం సాధించింది.

వటపత్రశాయిగా లక్ష్మీనారసింహుడు



అలంకార సేవలో ఊరేగుతున్న లక్ష్మీనారసింహుడు



వటపత్రశాయి అలంకారంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులు

యాదగిరికొండ(ఆలేరు) :

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనారసింహస్వామి దేవస్థానం అధ్యయనోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి అమ్మవార్లను వటపత్రశాయి, రాత్రి పరమపద నాథుడిగా ముస్తాబు చేశారు. అనంతరం బాలాలయంలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఉదయం నిత్య కై ంకర్యాలను నిర్వహించారు. అలాగే పంచామృతాలతో అభిషేకించి పట్టు వస్త్రాలను ధరింపచేశారు. వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం స్వామి అమ్మవార్ల సేవకుముందు వేద పండితులు, రుత్విక్కులు, పంచసూక్తాలు, పంచోపనిషత్తులు, దశ శాంతులను పారాయణం చేశారు. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య, భక్తుల భక్తిపారవశ్యం ముందుకు సాగుతుండగా స్వామి అమ్మవార్ల సేవ ముందుకు కదిలింది. ఉదయం సుదర్శన హోమంలో లక్ష్మీ, గరుడ, నారాయణ, ఆంజనేయం, వంటి దేవతల మూలమంత్రాలతో హవనం చేశారు. ఈకార్యక్రమంలో స్థానాచార్యులు రాఘవాచార్యులు, ఈఓ గీతారెడ్డి, ఆలయ ప్రధానార్చకులు నల్లందీగళ్ లక్ష్మీనరసింహాచార్యులు, సురేంద్రాచార్యులు, గట్టు యాదగిరిస్వామి, కాండూరి వెంకటాచార్యులు, ఆలయ అధికారులు దోర్బలభాస్కర శర్మ, సంద్ర మల్లేష్, రఘు, బాలాజి, సింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏసు నామకరణ దేవాలయ ఉత్సవం





ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఫాదర్లు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విదేశీయులు

మునుగోడు :

మండల కేంద్రంలోని ఏసునామకరణ దేవాలయం ఉత్సవాలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. 74 ఏళ్ల క్రితం నిర్మించిన ఆ చర్చికి ఏసునామకరణ దేవాలయం పేరు పెట్టుకొని ప్రతి ఏటా జనవరి 2వ తేదీన పెద్ద ఎత్తున ఉత్సవం నిర్వహిస్తారు. అదే తరహాలో ఈ ఏడాది వివిధ ప్రాంతాల పెద్దలతో పాటు ఫాదర్లు, క్రైస్తవులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు పాడిన పాటలు అందరిని అలరించాయి. ఉత్సవాల్లో భాగంగా చర్చి ఆవరణంలో జరిగిన జాతరకు వివిధ మతాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఏసు క్రీస్తుకు కొవ్వత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు. ఈ ఉత్సవాలకు మునుగోడుకు చెందిన విదేశాంగ రాయబారి చింతపల్లి రాజశేఖర్ హాజరు కాగా ఆయనను క్రైస్తవులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడు ఉన్నాడని, ఆయన చలువతోనే పూటగడవని మా కుటుంబం పొట్టచేత పట్టుకొని మునుగోడుకు వస్తే చర్చిలో ఫాదర్ తమకు సహాయం అందించి ఇక్కడే పని ఇచ్చారని, తాను ఉన్నత చదువు చదువుకొని నేడు మంచి ఉద్యోగంలో కొనసాగుతున్నానని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు ఆమెరికా నుంచి ఇరువురు దంపతులు హాజరై తెలుగు సాంప్రదాయం ప్రకారం పంచె, చీర కట్టుకొని అందరినీ ఆకట్టుకున్నారు. ఆ దంపతులతో అనేక మంది సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ఫాదర్లు, వివిధశాఖల అధికారులు, క్రైస్తవ మతస్తులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో ప్రతిభ



గోపితో పీఈటీ మాధవి

మునగాల (కోదాడ) : తమిళనాడు రాష్ట్రంలోని మధురైలో గత నెల 27నుంచి 30వరకు జాతీయ స్థాయిలో నిర్వహించిన 63వ జాతీయ పాఠశాలల టెన్నికాయిట్ పోటీల్లో స్థానిక ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థి తృతీయ స్థానం సాధించి తన ప్రతిభను చాటాడు. మండలంలోని కలకోవకు చెందిన సొంపంగు గోపి ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. విద్యనభ్యసిస్తున్న సొంపంగు గోపి ఈ పోటీలలో పాల్గొని తృతీయ స్థానం సాధించాడని మంగళవారం గోపి, వ్యాయామ ఉపాధ్యాయురాలు మాధవిని పాఠశాల ప్రిన్సిపాల్ సాయిఈశ్వరి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

నిరుపేదలకు సెంటు భూమి పంచాలంటే ఎన్నోరకాల నిబంధనలు పెట్టే రెవెన్యూ అధికారులు రూ.లక్షలు విలువ చేసే ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నా.. పట్టించుకోవడం లేదు. చిలుకూరు మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి వరి సాగు చేసేశారు. ఈ సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...


ప్రభుత్వ భూమిని ఆక్రమించి వరినాటు పెట్టిన దృశ్యం

ప్రభుత్వభూమి.. పరాధీనం

చిలుకూరు (కోదాడ) :

- జెర్రిపోతులగూడెంలో భూదందా..
- 3.20 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ
- దీని విలువ రూ.60లక్షల పైమాటే..
- ఆక్రమణదారులంతా ప్రజాప్రతినిధులే..!
- పట్టించుకోని అధికారులు

చిలుకూరు మండలం బేతవోలు రెవెన్యూ పరిధిలోని జెర్రిపోతులగూడెం గ్రామ శివారు లో వెలిదండకు వెళ్లే రోడ్డులో గల సర్వేనంబర్ 1747లో 3 ఎకరాల 20 కుంటల (ఎ.3.20కుంటలు) పోరంబోకు ప్రభుత్వభూమి (బండతో కూడినది) ఉంది. ఈ బండమీది నుంచే వెలిదండ పోవడానికి దారి ఉంది. అలాగే ఈ దారి ద్వారా చాలా మంది రైతుల తమ పొలాలకు వెళ్తుంటారు. ఈ భూమిని చదును చేసుకోవడంతో పాటు బండమీద మట్టి పోసుకొని లక్షల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారు. ఆక్రమణ చేసుకొని ఏకంగా ఈ రబీ సీజన్‌కు రెండు రోజుల క్రితం వరినాటు కూడా పెట్టారు. దీంతో గ్రామంలో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. ఆక్రమణదారులంతా బడా రైతులే. ఇందులో ఒకరు ప్రజాప్రతినిధి, మరొకరు అధికార పార్టీకి చెందిన నాయకుడు కావడం గమనార్హం. ఇంత జరుగుతున్నా.. వీరంతా అధికార పార్టీ వారు కావడంతో సంబంధిత అధికారులు కూడా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయం చివరకు అనోటా ఈనోటా పడి వెలుగులోకి వచ్చింది.

భూమి రేట్లు పెరుగుతండడంతో..

ప్రస్తుతం భూమికి రేటు పెరుగుతండడంతో ఖాళీగా కనిపిస్తున్న కుంట భూమిని కూడా వదలడం లేదు. ఇక ప్రభుత్వ భూమి అయితే దొరికినకాడికి కబ్జా చేసేస్తున్నారు. ఈ క్రమంలోనే ఖాళీగా ఉన్న భూమిను చదును చేసుకొని, బండపై మట్టిపోసి ఎ.3.20 కుంటల పోరంబోకు ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకుంటున్నారు. ఏకకంగా దారే లేకుండా మట్టి పోసేశారు. ఇదంతా వారం రోజులుగా జరుగుతున్నట్లుగా తెలిసింది. గ్రామ శివారు కావడంతో గ్రామస్తులకు ఆలస్యంగా తెలియడంతో ఇప్పుడు ఆక్రమణదారులపై మండిపడుతున్నారు. ఆక్రమణదారులంతా బడా రైతులు కావడం, ప్రజా ప్రతినిధులు కావడంతో ఈ విషయం పై తీవ్రస్థాయిలో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం అధికారులకు తెలియకనా.. లేక తెలిసినా బడా రైతులు, మాజీ ప్రతినిధులు కావడంతోనా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఆక్రమణ భూమి విలువ రూ.60 లక్షలు !

ప్రస్తుతం భూములకు విపరీతంగా రేట్లు పెరిగాయి. దీంతో ఎకరం భూమి విలువ రూ.20లక్షల పైనే ఉంటుంది. దీని ప్రకారం ఆక్రమణకు గురైన భూమి విలువ రూ.60 లక్షల రూపాయలపైనే ఉంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వభూమిని కాపాడి, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ కొల్లు దామోదర్‌రావును వివరణ కోరగా ఆక్రమణ భూమి విషయం తన దృష్టికి వచ్చిందని విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే కిశోర్


ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో మంగళవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

పోలీస్ కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు


కేక్ కట్‌చేస్తున్న ఎస్పీ ప్రకాశ్‌జాదవ్

సూర్యాపేటక్రైం : జిల్లా పోలీసుల కార్యాలయంలో మంగళవారం ఎస్పీ ప్రకాశ్‌జాదవ్ నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్‌చేసి ఏఎస్పీ ఇస్మాయిల్, డీపీఓ, ఎస్‌బీ, డీసీఆర్‌బీ, ఏఆర్ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంరద్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానంపై నిర్వహిస్తున్న అన్ని రకాల శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ మంజుభార్గవి, మొయిన్, గౌతమ్, సిరాజుద్దీన్, శ్రీను, రాజు, అశోక్, సోమయ్య, విద్యాసాగర్, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

కార్మికులను ఆదుకోని ప్రభుత్వం


సమావేశంలో మాట్లాడుతున్న రోశపతి

హుజూర్‌నగర్ : టీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని కులాలకు బిల్డింగ్‌లు కట్టిస్తామని తాయిలాలు ప్రకటిస్తూ.. అసంఘటిత రంగ కార్మికులను ఆదుకోకుండా కష్టాల పాలు చేస్తోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి శీతల రోశపతి అన్నారు. మంగళవారం పట్టణంలోని విజయలక్ష్మి థియేటర్ ఆవరణలో జరిగిన సిమెంట్, నాపరాయి కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండదని ప్రగల్భాలు పలికిన నాయకులు కార్మికులను పట్టించుకోకుండా కులాల పేరుతో భూములు కేటాయించి భవనాలు నిర్మిస్తే కార్మికుల సమస్యలు పరిష్కరించబడతాయా అని ప్రశ్నించారు. అనంతరం ఈ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మైపాల్, ఉపాధ్యక్షుడిగా వినోద్, కార్యదర్శిగా వీరనారాయణ, సహాయ కార్యదర్శిగా ప్రేమ్‌కుమార్, కోశాధికారిగా సాంబయ్య ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో కనకయ్య, పర్వతాలు పాల్గొన్నారు.

5నుంచి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న క్రీడల నిర్వహణ కమిటీ సభ్యులు

తుంగతుర్తి : మండలంలోని వెలుగుపల్లి గ్రామంలో మొదాల శేఖర్ యాదవ్ జ్ఞాపకార్థం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఈ నెల 5నుంచి నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ గైగొళ్ల బాలరాజు, మొదాల పరమేశ్ తెలిపారు. మంగళవారం మండలంలోని వెలుగుపల్లి గ్రామంలో క్రీడల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. క్రికెట్ క్రీడల్లో పాల్గొను క్రీడాకారులు ఎంట్రీ ఫీజు రూ.250 చెల్లించాలన్నారు. క్రీడల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ.8,116, ద్వితీయ బహుమతిగా రూ.5,116లతో పా టు షీల్డ్‌లు ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. వివరాలకు సెల్ : 9618267854, 9618305746 నంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సుమన్, సైదులు, సాయి, నాగరాజు ఉన్నారు.

టీఆర్‌ఎస్‌ది ప్రజావ్యతిరేక పాలన


సమావేశంలో మాట్లాడుతున్న టీజేఏసీ జిల్లా కన్వీనర్ ధర్మార్జున్

ఆత్మకూర్–ఎస్(సూర్యాపేట) : అమరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణలో టీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలన ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా కొనసాగుతోందని టీజేఏసీ జిల్లా కన్వీనర్ కుంట్ల ధర్మార్జున్ అన్నారు. మంగళవారం మండలంలోని కందగట్ల గ్రామంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిన తెలంగాణ సాధన పోరాటంలో యువకులు ఎన్నో ఆశలతో భాగస్వాములయ్యారన్నారు. వారి ఆశలను తుంగలో తొక్కి ఉద్యోగాలను భర్తీ చేయడంలేదన్నారు. ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ జిల్లా కోకన్వీనర్ తండు నాగరాజు, మండల కన్వీనర్ కుంచం సైదులు, తాటికొండ శంభారెడ్డి, కొల్లు కృష్ణారెడ్డి, అర్రూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలను అరికట్టేందుకే 'ఈపాస్'


డీలర్లకు యంత్రాలను అందజేస్తున్న జేసీ సంజీవరెడ్డి

సూర్యాపేట : ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థలో అక్రమాలు జరగకుండా అరికట్టేందుకే రేషన్ దుకాణాల్లో ఈపాస్ విధానాన్ని అమలు చేస్తోందని జిల్లా జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బ్రాహ్మండ్లపల్లి ఫంక్షన్‌హాల్‌లో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రేషన్ డీలర్లకుఈ పాస్ యంత్రాలపై నిర్వహించిన శిక్షణ, అవగాహన కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. పౌరసరఫరాల దుకానాలను అవినీతి,అక్రమాలు జరగకుండా ఈ పాస్ యంత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి నెల నుంచి జిల్లా వ్యాప్తంగా 609 రేషన్ దుకాణాల్లో ఈపాస్ యంత్రాల ద్వారా లబ్ధిదారులకు రేషన్ సరుకులు ఇవ్వడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని చెప్పారు. ఈ పాస్ యంత్రం కాంటాకు అనుసంధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. రేషన్ డీలర్లు ఈ పాస్ విధానంతో గ్రామాలు, పట్టణాల్లో రేషన్ సరుకలను ప్రజలకు అందించాలని సూచించారు. అనంతరం సివిల్ సప్లయ్ కమిషనర్ కాశీవిశ్వనాథంతో కలిసి డీలర్లకు ఈ పాస్ యంత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీఎస్‌ఓ అనురాధ, ఏఎస్‌ఓ మాధవి, డీఎం రాంపతి, డీటీసీఎస్ బ్రహ్మయ్య, సురేష్ పాల్గొన్నారు.

'కలెక్టరేట్ నిర్మాణం'పై గ్రామసభ


గ్రామ సభలో పాల్గొన్న ఆర్‌డీఓ, గ్రామస్తులు

చివ్వెంల (సూర్యాపేట) : మండలంలోని కుడకుడ గ్రామ శివారులో నిర్మించనున్న కలెక్టరేట్ భవన సముదాయం విషయమై మంగళవారం రెవెన్యూ అధికారులు గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ నిర్మాణ స్థలంలో ఉన్న 22 ఎకరాల్లో సర్వేనంబర్ 302లో ఉన్న 12 ఎకరాలు తనదే అంటూ గ్రామ నుంచి వలస వెళ్లి తిరిగి వచ్చిన వ్యక్తి కోర్టులో పిటిషన్ వేశారు. దీంతో రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించి సంబంధిత భూమి వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా భవన నిర్మాణంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్‌డీఓ మోహన్‌రావు. తహసీల్దార్ ఈవీ.రమణారావు. గ్రామ సర్పంచ్ గొట్టేటి లింగమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌యాదవ్

రైతుల శ్రమను దోచుకుంటున్న ప్రభుత్వం

హుజూర్‌నగర్ : రాష్ట్రంలోని టీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకుండా వారి శ్రమను దోచుకుంటుందని కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్ల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం 24 గంటల విద్యుత్ పేరుతో వ్యవసాయ విద్యుత్ ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగిస్తే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం భారీగా విజయవంతం కావడంపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో పట్టణ కిసాన్‌సెల్ అధ్యక్షుడు మోదాల లింగయ్యయాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు పులిచింతల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, అంజయ్యయాదవ్, కిషన్‌రావు, సత్యనారాయణ, సైదులుగౌడ్, సత్యం, రవి పాల్గొన్నారు.

సాగర్ డ్యాం



- లాఠీకర్రల మాటున సాగర్ డ్యాం భద్రత
- సిబ్బంది కొరత.. అత్యాధునిక ఆయుధాలు కరువు
- డ్యాం భద్రతపై పెదవి విరుస్తున్న కేంద్ర నిఘా విభాగాలు

సాక్షి ఫోకస్

బహుళార్థసాధక
నిద్రావస్థలో ఉంది
ప్రాజెక్టు చిత్రాలు
భద్రతపై ప్రతి సం
కేంద్రపారిశ్రామి
చిన(ఎస్‌బి) దళ
భద్రతపై సూచ
జరిగినా ఎదురి
రాష్ట్ర ప్రభుత్వా
ఇగా ఉంటున్
కర్రలే తప్ప ఎ
కాదు కదా క
కేంద్ర నిఘా



నిద్రావస్థలో నిఘా..

నాగార్జునసాగర్ :

నాగార్జునసాగర్ డ్యాం, ఇక్కడ ఉన్న జలవిద్యుత్ కేంద్రాలు తీవ్రవాదుల హిట్‌లిస్టులో ఉన్నాయన్నది ఇప్పటి మాటకాదు.. ఇది దశాబ్ద కాలం క్రితం నాటిది. సిమి, హిజ్బుల్ ముజాహిద్దీన్ వంటి తీవ్రవాద సంస్థలు డ్యాం పేల్చివేతకు కుట్ర పన్నాయని తగిన భద్రతాచర్యలు తీసుకోవాలని అప్పుడే కేంద్ర ఇంటలిజెన్స్ నిఘావర్గాలు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం డ్యాం భద్రతను స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్స్(ఎస్‌పీఎఫ్)కు అప్పగించి చేతులు దులుపుకుంది.

150మందికి 75మంది సిబ్బంది

కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టుల్లో అతిపెద్దదైన జలాశయం నాగార్జునసాగర్. రెండు తెలుగు రాష్ట్రాల మధ్యన ఉంది. దీని భద్రతకు గాను సుమారు 150 మంది సాయుధులైన సిబ్బంది అవసరం. కాని కేవలం 75 మంది సిబ్బంది లాఠీ కర్రలతో భద్రతను చేకూర్చారు.

పనిచేయని రిమోట్‌గేట్లు



ప్రధాన డ్యాం మెయిన్‌గేట్లకు ఇరువైపులా,ఎర్తుడ్యాంకు ఇరువైపులా రిమోట్ గేట్లను ఏర్పాటు చేశారు. అవి మున్నాళ్లలోనే పాడయ్యాయి. ఆగేట్లను ఎస్‌పీఎఫ్ సిబ్బంది చేతితో నెట్టి ఆపరేట్ చేస్తున్నారు. సాగునీటిశాఖ అధికారులకు కనీసం ఆగేట్లకు మరమ్మతులు చేయిద్దామన్న ద్యాస కూడా లేదని, ఎడమకాలువ వద్ద ఏర్పాటు చేసిన సిబ్బంది వెళ్లేద్వారం పూర్తికాక ముందే అధికారులు కంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించారు. నేటికి ఆ ద్వారం అలాగే ఉంది. వాహనాలు వెళ్లే పెద్దగేటు ద్వారానే సిబ్బంది లోపలకు వెళ్తున్నారు.

పలుమార్లు కేంద్ర, రాష్ట్ర నిఘా సంస్థలు డ్యాం అధికారులకు ఇచ్చిన సూచనల మేరకు కొన్ని చోట్ల గార్డు రూములు నిర్మించారు. వాటిలో మరుగుదొడ్లు నిర్మించలేదు. సిబ్బంది విశ్రాంతి తీసుకోవడా

ప్రస్తుతం తీసుకున్న చర్యలివే..

నికి ఎలాంటి వసతులు లేవు. మెయిన్‌డ్యాంతో పాటు ప్రధాన ప్రాంతాల్లో జలాశయం చుట్టు గోడలు నిర్మించారు. ఆగోడపై నుంచి ఎక్కడానికి వీలు లేకుండా విద్యుత్ కంచెను ఏర్పాటు చేశారు. ఈ కంచె వెంట 24గంటలు వాహనాల్లో గస్తీ తిరగడానికి రోడ్లు ఏర్పాటు చేయలేదు. డ్యాంపై సీసీ కెమెరాలు మూడింటిని ఏర్పాటు చేశారు. వాటిపనితీరును నమోదు చేయడం లేదు.



సాగర్‌డ్యాంపై ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

గార్డురూములను పెంచాలని ప్రతిపాదన

ప్రస్తుతం గార్డు రూములు ప్రధాన డ్యాంకు ఇరువైపుల, దిగువన420, 515గ్యాలరీలకు ఇరువైపులా స్పిల్‌వే దగ్గరకు వెళ్లే దారి వద్ద, ఎర్తుడ్యాంకు ఇరువైపుల, డైవర్షన్ టన్నుల్ వద్ద ,ఎడమకాలువ హెడ్‌రెగ్యులేటర్ వద్ద గార్డు రూములను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 11 ఉన్నాయి ఇంకా వీటి సంఖ్యను మరో ఐదు పెంచాలనే ప్రతిపాదనలు ఉన్నాయి.

డ్యాం భద్రంగా ఉండాలంటే..

డ్యాం భద్రతకు పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలి. ఆత్యాధునికమైన ఆయుధాలు ఇవ్వాలి. డ్యాంపై మెటల్ డిటెక్టర్లు, సెర్చ్‌లైట్లు, వైకిల్ రిసర్చ్ మిర్రర్లు, బైనాక్యులర్లు, నైట్‌గాగూల్స్‌విజన్, అత్యంత వెలుతురు నిచ్చే మెర్క్యూరి డ్యాం లైట్లు ఏర్పాటు చేయాలి. నదిగుండా వచ్చే తీవ్రవాదుల ముప్పును ఎదుర్కొనేందుకు స్పీడ్‌బోట్లు, వాచ్‌టవర్స్, నిఘాపరికరాలు, అందుబాటులోకి తెచ్చి ఏర్పాటు చేసిన సీసీకెమెరాలను పనిలోకి తీసుకురావాలి. వీటిని ఏర్పాటు చేయడంతో పాటు ఎస్‌పీఎఫ్ సిబ్బందికి ఎప్పటికప్పుడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసే శత్రు దాడులపై అవగాహన కల్పిస్తూ శిక్షణనిస్తుండాలి.

సీఐఎస్‌ఎఫ్ ఆధీనంలోకి మారితేనే పూర్తి భద్రత....?

రాష్ట్ర విభజన నేపథ్యంలో కృష్ణా, గోదావరి రివర్ బోర్డులు కాగితాలపై ఏర్పాటయ్యాయి. ప్రాజెక్టుల రక్షణతో పాటు కాల్వల రక్షణకు గాను సీఐఎస్‌ఎఫ్ దళాలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. వారు ఆయా ప్రాజెక్టులు, కాల్వలను చూసివెళ్లారు. 300 మంది సిబ్బంది అవసరమని చెప్పారు. వారికి కావాల్సిన వసతులు, వాహనాలు కార్యాలయాలు వారి పిల్లల చదువులకు పాఠశాల వసతులు తదితర అన్ని ఏర్పాట్లకు గాను సంవత్సరానికి రూ.100కోట్లు అవసరమని అంచనా వేసి చెప్పారు. ఈ ప్రతులను రెండు రాష్ట్రాలకు పంపారు. ఇరురాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈఖర్చును కేంద్రాన్నే అడగమని లేఖలు రాశారు. రక్షణ కాకుండా రివర్‌బోర్డు పూర్తిస్థాయిలో ఏర్పాటు కావడానికి కార్యాలయాలు క్యాడర్ సిబ్బంది, వాహనాలు తదితర ఖర్చులే తడిసి మోపెడయ్యేలా ఉందని రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తున్నాయి. ఇలాంటి దశలో పారిశ్రామిక రక్షణ దళం రావడమనేది కొంత ఆలస్యమయ్యే అవకాశాలున్నాయని



కేంద్ర ప్రభుత్వం భరించేలా చర్యలు తీసుకుంటే త్వరితగతిన వచ్చే అవకాశాలుంటాయని డ్యాం అధికారులు అంచనా వేస్తున్నారు.



ప్రాజెక్టు అయిన నాగార్జునసాగర్‌లో నిఘా
. తీవ్రవాదుల హిట్‌లిస్టులో ఉన్న ఈ మానవ నిర్మిత
గతంలోనే పాకిస్తాన్ ఉగ్రవాదుల వద్ద లభ్యమయ్యాయి.
ంవత్సరం కేంద్రనిఘావిభాగం(ఇంటలిజెన్స్‌బ్యూరో)
క భద్రతాదళం (సీఐఎస్ఎఫ్) రాష్ట్ర భద్రతకు సంబంధిం
ాలు ఎప్పటికప్పుడు సాగర్‌ను సందర్శిస్తూనే ఉన్నాయి.
నలు చేయడంతో పాటు ఎలాంటి తీవ్రమైన సంఘటనలు
ోక్కవడానికిగాను రెక్కి నిర్వహించి వెళ్తుంటాయి. కేంద్ర,
లు ఇంత ముందుచూపుతో ఉంటున్నప్పటికీ ఇక్కడ రక్ష
ఎస్పీఎఫ్ (ప్రత్యేక రక్షణ దళం)సిబ్బంది వద్ద కేవలం లాఠీ
లాంటి ఆయుధాలు లేవు. వారికి విశ్రాంతి తీసుకోవడానికి
నీసం మలమూత్రాలు విసర్జించడానికి వసతులులేవు. దీనిపై
విభాగాలు పెదవి విరుస్తున్నాయి.



ఎర్తుడ్యాం ముఖద్వారం గేటు కదలకపోవడంతో నెట్టుతున్న ఎస్పీఎఫ్ కానిస్టేబుల్

రక్షణ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అత్యాధునిక ఆయుధాలు ఇచ్చే మాట అటుంచితే ంప్రదాయ ఆయుధాలు కూడా అందుబాటులో లేవు. వాకీటాకీలు, లాఠీకర్రలు మినహాయిస్తే ఎస్పీ ఫ్ సిబ్బంది వద్ద ఎలాంటి అత్యాధునిక ఆయుధాలు లేవు. సాగర్‌డ్యాం పూర్తిగా నల్లమల అటవీప్రాం ంలో ఉంది. కృష్ణానది పరీవాహక ప్రాంతం చుట్టు కూడా దట్టమైన నల్లమల అడవులే ఉన్నాయి. అంతే

ప్రాజెక్టు రక్షణకు లాఠీకర్రలే దిక్కు..

కాదు గతంలో మావోయిస్టుల ప్రాబల్యం పూర్తిస్థాయిలో ఉండేది. ఈ నేపథ్యంలో ఎస్పీఎఫ్ సిబ్బందికి ఆయుధాలు ఇస్తే మావోయిస్టులు అపహరించుకుపోయే ప్రమాదం ఉందని నిఘావర్గాలు హెచ్చరించాయి. దీంతో ఎస్పీఎఫ్ సిబ్బంది వద్ద ఉన్న ఆయుధాలను నల్లగొండ ఎస్పీ కార్యాలయానికి తరలించారు. నల్లగొండ జిల్లాలోని కృష్ణపట్టెదళం గుంటూరు జిల్లాలోని పలనాడు దళం పూర్తిగా కనుమరుగయ్యాక ఈప్రాంతంలో మావోయిస్టుల ప్రాబల్యం తగ్గుతూ వచ్చింది. జిల్లాకు చెందిన మావోయిస్టులు ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్నప్పటికీ జిల్లాలో ఎలాంటి కార్యకలాపాలు లేవని ఎస్పీ ఇటీవల మావోయిస్టులు లేని జిల్లాగా నల్లగొండను ప్రకటించారు. గతంలో ఎస్పీఎఫ్ దళాలకు ఆయుధాలు ఇచ్చే విషయంపై గుంటూరు, నల్లగొండ జిల్లాల ఎస్పీలు రాష్ట్ర నిఘా విభాగాల అధికారులు పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. అయినప్పటికీ వారు ఒక నిర్ణయానికి రాలేకపోయారు. దేశంలో ఎక్కడైన ఉగ్రవాద చర్యలు జరుగగానే ఉలిక్కిపడి అప్పటికప్పుడు నల్లగొండ, గుంటూరు జిల్లాల నుంచి సాయుధులైన పోలీసులతో వారం రోజుల పాటు భద్రతను చేకూర్చడం తర్వాత షరామామూలుగానే పరిస్థితులు మారిపోతున్నాయి.



చేనేత కళాకారులకు ప్రత్యేక గుర్తింపు..



- ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన ద్వారా నైపుణ్యం కలిగిన కళాకారులకు శిక్షణ
- సర్టిఫికెట్లను అందజేయనున్న కేంద్రం

భూదాన్‌పోచంపల్లి(భువనగిరి) :

డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థికి పూర్తి కాగానే పట్టా వస్తుంది.. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వ్యక్తిని డ్రైవర్‌గా గుర్తిస్తాం.. కానీ ఎంతో నైపుణ్యం కల్గి ఉన్న చేనేత కళాకారులకు మాత్రం ఎలాంటి గుర్తింపు లేక కార్మికులుగానే మిగిలిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలకు ఎంతో గుర్తింపు ఉంది. ఖైరతాబాద్ వినాయకుడికి భారీ కండువాలు, ఇటీవల ప్రపంచ తెలుగు మహాసభల్లో పట్టు శాలువాలు, అమెరికా, యూరప్ తదితర దేశాలకు ఎగుమతులు చేసే స్కార్ఫ్‌లతో జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి వచ్చింది. కాని ఆ వస్త్రాలను నేసిన కార్మికుడికి మాత్రం గుర్తింపు లేదు. అందుకే కేంద్ర ప్రభుత్వం స్కిల్ ఇండియా నినాదంతో ముందుకెళ్తూ వృత్తిలో నైపుణ్యం కల్గిన చేనేత కళాకారుల్లో దాగి ఉన్న వృత్తి నైపుణ్యాలను గుర్తించి, వారికి భరోసా కల్పిం చడానికి మరో పథకానికి శ్రీకా రం చుట్టింది. ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన పథకం ద్వారా నైపుణ్యాలు కల్గిన కళాకారులను గుర్తించి, తగిన శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను అందజేయనున్నారు. అంతేకాక సమాజంలో కళాకారులుగా ప్రత్యేక గుర్తింపు, హోదా ఇవ్వనుంది.

వృత్తికి గుర్తింపు...

రికగ్నేషన్ ఆఫ్ ప్రయిర్ లెర్నింగ్(ఆర్పీఎల్) ద్వారా చేనేత కార్మికుడిలో దాగి ఉన్న అసాధారణ వృత్తి నైపుణ్యాలను గుర్తిస్తారు. మగ్గం నేయడం, రంగులద్దకం, జాక్వార్డ్ డిజైన్స్, కలంకారీ, ఇక్కత్ తదితర కళల్లో ఎందులో ప్రావీణ్యం కల్గి ఉన్నాడో పరిశీలిస్తారు. తర్వాత పునఃశ్చరణ తరగతులను నిర్వహించి వారి నైపుణ్యాలను అంచనావేస్తారు. తదనంతరం వీరికి ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన పథకం ద్వారా ఉచిత శిక్షణ ఇచ్చి వారి నైపుణ్యాలను మరింత మెరుగుపరుస్తారు. శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రమాణిక సర్టిఫికెట్స్‌ను పంపిణీ చేస్తారు.

పథకానికి అర్హులు వీరే..

- ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా కల్గిన ప్రతి చేనేత కార్మికుడు, కళాకారుడు ఈ పథకంలో చేరవచ్చు.
- మగ్గం, రంగులద్దకం, ఇతర ఏదేని వృత్తి నైపుణ్యంలో కనీసం 6 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.

ప్రయోజనాలు ఇవే..

- భారత ప్రభుత్వం ఇచ్చే ప్రామాణిక ధృవీకరణ పత్రం, గుర్తింపు కార్డు ద్వారా ఆ కార్మికుడు, కళాకారుడికి సమాజంలో గుర్తింపు, హోదా లభిస్తుంది.
- ప్రధానమంత్రి ముద్రయోజన యోజన కింద వారు సులభంగా రుణాలు పొందే అవకాశం ఉంటుంది.
- పునఃశ్చరణ కార్యక్రమంలో పాల్గొన్న, ఉత్తీర్ణులైన ఒక్కొక్కరికి రూ. 500లు చెల్లించనున్నారు.

ఉమ్మడి జిల్లాలో 7వేల మందికి...

యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 5 వేల మగ్గాలు, నల్లగొండ జిల్లాలో 1,918, సూర్యాపేట జిల్లాలో 60 మగ్గాలు ఉన్నాయి. వీటికి జియో ట్యాగింగ్ కూడా పూర్తి చేశారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 7వేలకు పైగా చేనేత కళాకారులకు ప్రధాన మంత్రి కౌశల్ వికాస యోజన పథకం కింద శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. చేనేత ప్రభావితం గల పోచంపల్లి, చౌటుప్పల్, కోయలగూడెం, రామన్నపేట, మోత్కూర్, ఆలేరు, రాజాపేట, భువనగిరి, నారాయణపురం, చండూర్, గట్టుప్పల్ తదితర మండలాల్లో గల చేనేతసహకార సంఘాలు, ఇతర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను ఇప్పిస్తున్నారు.



శిక్షణకు హాజరైన చేనేత కళాకారులు

కార్మికుడికి గుర్తింపు వస్తుంది



ఎంతో నైపుణ్యం ఉన్న చేనేత కళాకారులు ఎలాంటి గుర్తింపునకు నోచుకోలేదు. కాని ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన పథకం ద్వారా శిక్షణ పొందిన వారికి ప్రత్యేక గుర్తింపు కార్డు ఇవ్వడం వల్ల, ఏ రాష్ట్రానికి వెళ్లినా కళాకారుడిగా గుర్తింపు వస్తుంది. అంతేకాక ముద్ర రుణాలు, ప్రభుత్వ పథకాలను పొందడానికి సులభతరం అవుతుంది.

- భారత వాసుదేవ్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు, పోచంపల్లి

ఆనందంగా ఉంది



నేను పాతికేళ్లుగా మగ్గం నేస్తూ జీవనోపాధి పొందుతున్నాను. పదేళ్లుగా చేనేతలో సాంప్రదాయ డిజైన్లలో పలు మార్పులు తెస్తూ నూతన ఆవిష్కరణలు చేస్తూ డిజైనర్‌గా రాణిస్తున్నాను. కాని గుర్తింపులేదు. కేంద్రప్రభుత్వం ఈ పథకం ద్వారా గుర్తింపుకార్డు ఇస్తున్నందుకు ఆనందంగా, గర్వంగా ఉంది.

- బిట్ల నర్సింహ, డిజైనర్, పోచంపల్లి

కార్మికులకు ఎంతో ఉపయోగం




నైపుణ్యం కలిగిన చేనేత కార్మికులు, కళాకారులకు ఎంతో ఉపయోగకరం. మొదటి దశలో చేనేత సహకార సంఘం, ఇటు షార్ప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా పోచంపల్లిలో 1000 మందికి శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ పూర్తికాగానే సర్టిఫికెట్స్‌తో పాటు ఆధార్‌తో అనుసంధానం చేసిన గుర్తింపు కార్డు ఇస్తాం. కళాకారుడిగా ఎంతో గుర్తింపునిస్తుంది.

- బి. దయానంద్, ఇన్‌స్ట్రక్టర్

ముమ్మరంగా వరినాట్లు

కేతేపల్లి(నకిరేకల్) : మూసీ ఆయకట్టులో రబీ వరినాట్ల సందడి నెలకొంది. గత డిసెంబర్ 18 తేదీన మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వలకు అధికారులు నీటిని విడుదల చేశారు. మొదటి విడత నీటి విడుదల గడువు మరో పది రోజుల్లో ముగుస్తుండడంతో వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. రైతులు, నాట్లువేసే కూలీలతో ఆయకట్టు సందడిగా మారింది.



వరినాటు వేస్తున్న కూలీలు



ఎరువులు చల్లుతున్న రైతు



ట్రాక్టర్‌తో దమ్ము చేస్తూ..



వరినారు లుంగలు కడుతున్న కూలీలు

ఫుల్ కిక్కు



- నూతన సంవత్సర వేడుకల్లో ఏరులైన మద్యం
- డిసెంబర్ 31 నాడే రూ.6.39 కోట్ల అమ్మకాలు
- ఒక్క నెలలోనే ఉమ్మడి జిల్లాలో మద్యం సేల్స్ రూ.169.38 కోట్లు
- 2016 డిసెంబర్‌తో పోలిస్తే ప్రభుత్వానికి రాబడి రూ.44.89 కోట్లు అదనపు రాబడి

నల్లగొండ : ఉమ్మడి జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. కొత్త ఏడాది రాక సందర్భంగా మందు బాబులు పగలు, రాత్రి తేడా లేకుండా మద్యం కిక్కుతో ఊగిపోయారు. 2016 సంబురాలతో పోలిస్తే 2017 డిసెంబర్ వేడుకలు జోరుగా సాగాయి. అయితే ఈ ఏడాది వేడుకల పైన పోలీస్ ఆంక్షలు కఠినంగా అమలు చేయడంతో ఎలాంటి హంగూ, ఆర్భాటం లేకుండా ముగించేశారు. అర్ధరాత్రి వరకు వైన్స్‌లు, బార్లు తెరిచి ఉంచినప్పటికీ పోలీస్ శాఖ హెచ్చరికలతో రహస్య ప్రదేశాల్లోనే కొత్త సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. దసరా తర్వాత మళ్లీ కొత్త సంవత్సరం రాక సందర్భంగానే మద్యం అమ్మకాలకు విపరీతమైన గిరాకీ ఉంటుంది. 2016 డిసెంబర్‌లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ.124.49 కోట్ల మద్యం విక్రయాలు జరిగితే.. 2017 డిసెంబర్‌లో రూ.169.38 కోట్లకు పెరిగింది. అంటే ఒక్క నెలలోనే ప్రభుత్వానికి అదనంగా రూ.44.89 కోట్ల ఆదాయం సమకూరింది. ఉమ్మడి జిల్లాలో మద్యం దుకాణాలు 276, బార్లు 27 ఉన్నాయి. వీటి ద్వారా 2016 డిసెంబర్‌లో లిక్కర్ 2,49,134 పెట్టెలు అమ్ముడుకాగా, బీర్లు 2,26,65 పెట్టెలు అమ్ముడయ్యాయి. 2017 డిసెంబర్‌లో లిక్కర్ 3,25,329 పెట్టెలు, బీర్లు 3,59,368 పెట్టెలు అమ్ముడయ్యాయి.

ఒక్కరోజులోనే రూ.6.39 కోట్లు...

2017కు వీడ్కోలు చెబుతూ.. 2018కి స్వాగతం పలికేందుకు డిసెంబర్ 31న మందు బాబులు మద్యం మత్తులో తేలిపోయారు. సాధారణ రోజులతో పోలిస్తే డిసెంబర్ 31న రూ.6.39 కోట్లు మద్యాన్ని విక్రయించారు. దీనికోసం గత నెల 26న ఒక్క రోజే రూ.15 కోట్ల మద్యాన్ని వ్యాపారులు కొనుగోలు చేశారు. అంతకు రెండు రోజులు ముందు నుంచే వరుస సెలవు దినాలు కావడంతో 26న వ్యాపారులు పెద్ద మొత్తంలో మద్యం కొనుగోలు చేశారు.

జిల్లాలో డిసెంబర్ 1 నుంచి 31 వతేదీ వరకు జరిగిన లిక్కర్, బీర్ల అమ్మకాలు (స్టేషన్‌ల వారీగా)

	2016		2017	
స్టేషన్లు	లిక్కర్	బీర్లు	లిక్కర్	బీర్లు (పెట్టెలు)
నల్లగొండ	29,938	34,920	36,339	52,009
సూర్యాపేట	25,933	27,026	36,943	41,097
తుంగతుర్తి	12,359	11,211	15,697	19,223
నకిరేకల్	11,598	13,923	16,610	20,673
చండూరు	10,358	11,009	14,080	17,049
భువనగిరి	23,662	18,641	26,012	30,236
రామన్నపేట	12,748	18,641	26,012	30,236
ఆలేరు	14,656	13,853	17,075	21,559
మోత్కూరు	8,912	7,967	10,304	13,736
మిర్యాలగూడ	21,218	19,715	32,457	33,894
హుజూర్‌నగర్	19,647	9.630	23,719	17.005
కోదాడ	20,597	10,490	27,405	14,467
హాలియా	12,709	11,484	19,224	21,067
దేవరకొండ	16,375	12,844	21,753	20,191
నాంపల్లి	8,424	10,356	13,392	18,188

దైవచింతనతో మానసిక ప్రశాంతత

- జెడ్పీ చైర్మన్ నేనావత్ బాలునాయక్



ఆలయంలో పూజలు చేస్తున్న బాలునాయక్

డిండి (దేవరకొండ) : దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని జెడ్పీ చైర్మన్ నేనావత్ బాలునాయక్ అన్నారు. స్థానిక హరిహరక్షేత్ర అయ్యప్ప ఆలయంలో కొనసాగుతున్న వార్షికోత్సవాల్లో మంగళవారం ఆయన అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జెడ్పీ నిధులు రూ.5 లక్షలతో నిర్మించనున్న ఆలయ కమ్యూనిటీ హాల్ భవనం పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మాంచారు. కార్యక్రమంలో దొంతినేని వెంకటేశ్వర్‌రావు, మల్లురెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, పాపానాయక్, కుర్మారెడ్డి, శ్రీనివాస్‌రావు, మేకల కాశన్న, పోలం లక్ష్మణ్, గిరమోని శ్రీనువాసులు, గడ్డమీది సాయి, ఖలీం, లక్ష్మారెడ్డి, కర్ణాకర్, శ్రీపతిరావు, మల్లేష్, ఏటి.కృష్ణ, కేశవులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

జనవరిలో రైతాంగ యాత్రలు : టీజేఏసీ



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పానగల్ (నల్లగొండ) : ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలను ఎత్తిచూపుతూ టీజేఏసీ ఆధ్వర్యంలో జనవరిలో అధ్యయన యాత్రలు నిర్వహిస్తామని టీజేఏసీ నేతలు కె.ధర్మార్జున్, కె.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన టీజేఏసీ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. రైతాంగాని కాపాడుకునే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి పల్లెపల్లెకు యాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు. రైతాంగ సమస్యలపై సమగ్రంగా అధ్యయనం చేసి, దేశానికి వెన్నెముకైన రైతుని కాపాడుదామని పిలుపునిచ్చారు. సమావేశంలో టీఏజేసీ జిల్లా కన్వీనర్ పన్నాల గోపాల్‌రెడ్డి, కో కన్వీనర్ గాజుల శ్రీనివాస్, పందుల సైదులు, గడ్డపాటి సురేందర, నార్ల అంజయ్య, పాపిరెడ్డి, నాగిళ్ల శంకర్, బుచ్చిరెడ్డి, వీరానాయక్, పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

శిశుగృహకు చిన్నారి తరలింపు



హాలియా (నాగార్జునసాగర్) : పందొమ్మిది రోజుల చిన్నారిని శిశుగృహకు తరలించారు. పెద్దవూర మండలం జయరాంతండాకు చెందిన రమావత్ భీమా, నాగమణి దంపతులకు రెండో సంతానంగా ఆడబిడ్డ జన్మించింది. బిడ్డను సాకలేమని రెండు రోజుల శిశువుతో గత నెల 13న హాలియా ఐసీడీఎస్ కార్యాలయానికి వచ్చారు. ఐసీడీఎస్ అధికారులు దంపతులకు కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి పంపించారు. తిగిరి మంగళవా రం బిడ్డను తీసుకోవాలని ఐసీడీఎస్ కార్యాలయానికి వచ్చారు. అధికారులు నచ్చజెప్పినా వినకపోవడంతో ఆడశిశువును నల్లగొండ శిశుగృహకు తరలించినట్లు సీడీపీఓ పద్మావతి తెలిపారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



బెలూన్ ఎగురవేస్తున్న జూలకంటి రంగారెడ్డి

నల్లగొండ టౌన్ : ఫిబ్రవరి 4 నుంచి 7వ తేదీ వరకు జిల్లా కేంద్రంలో జరిగే సీపీఎం రాష్ట్ర ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మహాసభల బెలూన్‌ను ఆయన ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధులను విడుదల చేసి వెంటనే పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, పాలడుగు నాగార్జున, కున్‌రెడ్డి నాగిరెడ్డి, కందాల ప్రమీల, ఎండీ.సలీం, సయ్యద్‌హాషం, వి.నారాయణరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, వసంతకుమార్, కృష్ణారెడ్డి, కోట్ల అశోక్‌రెడ్డి, సైదులు, బారాజ్ , ఇస్తారి పాల్గొన్నారు.

బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీచేయాలి

- ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు



మాట్లాడుతున్న నాగరాజు

మునగాల (కోదాడ) : ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండారు నాగరాజు కోరారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ యువకులకు ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు మిట్టగణుపుల శ్రీను, వీరబాబు, సతీష్, రమేష్, జగన్నాథం, ఆటో శ్రీను పాల్గొన్నారు.

అంతా ఓకే..

- సర్వేల్లో పనితీరు బాగుంది
- కలిసికట్టుగా పనిచేయాలి
- ఉమ్మడి జిల్లా నేతలతో సీఎం కేసీఆర్



సీఎం కేసీఆర్‌ను కలిసిన మంత్రి జగదీశ్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు

సాక్షిప్రతినిధి, నల్లగొండ : 'ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్టీ బాగుంది.. సర్వేల్లో పనితీరు బాగుంది.. స్పీడ్‌ను ఇంకా పెంచాలి. ఎక్కడా డ్యామేజ్ కావద్దు.. సీనియర్ నేతలను గౌరవిద్దాం' అంటూ సీఎం కేసీఆర్ ఉమ్మడి జిల్లాలోని ఆ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు, నేతలకు భరోసా ఇచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నేతలు మంగళవారం ప్రగతిభవన్‌లో సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం వారితో కొద్దిసేపు ముచ్చటించారు. సర్వేల్లో పనితీరు బాగుందని, వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో 12 సీట్లు దక్కించుకుంటామని అన్నారు. ఎక్కడా డ్యామేజ్ కాకుండా ఇప్పుడున్న స్పీడ్ పెంచాలని సూచించారు. నేతలంతా కలిసికట్టుగా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో ప్రచారం చేయించాలన్నారు. ముఖ్యంగా 24 గంటల విద్యుత్, ఎకరాకు రూ.4 వేలు పథకంపై కేడర్‌తో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. అలాగే భూ ప్రక్షాళన రాష్ట్రంలో విజయవంతమైందన్నారు. సీనియర్ నేతలను కూడా ఏదోఒకటి చేద్దామన్నారు. అమరేందర్‌రెడ్డి లాంటి వాళ్లను గౌరవిద్దామని, అంతా ఏకతాటిపై పనిచేయాలని చెప్పినట్లు సమాచారం. సీఎంను కలిసిన వారిలో విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పూల రవీందర్, ఎలిమినేటి క్రిష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, భాస్కర్‌రావు, గాదరి కిశోర్, రవీంద్రనాయక్, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి, నేతలు నోముల నర్సింహయ్య, నంద్యాల దయాకర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, శంకరమ్మ, అల్లుగబెల్లి అమరేందర్‌రెడ్డి, చాడ కిషన్‌రెడ్డి, సోమా భరత్‌కుమార్ ఉన్నారు.



పంచ్ పడితే పతకమే!

- ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో రాణిస్తున్న తెలుగుతేజం
- సూపర్ బాక్సింగ్ లీగ్‌లో ఉత్తమ ప్రతిభ
- దేశసేవ చేస్తూనే క్రీడల్లో రాణిస్తున్న జవాన్
- ఒలింపిక్స్ పతకమే లక్ష్యమంటున్న వెంకటేశ్వర్లు


సాధించిన పతకాలతో వెంకటేశ్వర్లు..

ఎక్కడో మారుమూల తండాలో పుట్టిన ఆ యువకుడు అంతర్జాతీయ స్థాయి బాక్సర్‌గా ఎదిగాడు. దేశసేవ కోసం సైనికుడైనా.. తాను నేర్చుకున్న బాక్సింగ్‌ను వదల్లేదు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి మండలం డొక్కలబావి తండాకు చెందిన సఫావత్ వెంకటేశ్వర్లు ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో మన రాష్ట్రానికి పతకాల పంట పండిస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

– తిరుమలగిరి నుంచి పెద్దబోయిన అశోక్

ఆర్మీలో పనిచేస్తూనే..


నల్లగొండలోని మార్కోని ఐటీఐ కళాశాలలో చదువుతున్న సమయంలోనే బాక్సింగ్ వైపు మళ్లాడు వెంకటేశ్వర్లు. అప్పట్లో వన్‌టౌన్ ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న జిలానీ.. వెంకటేశ్వర్లుకు అండగా నిలిచారు. చదువుకు అవసరమైన పుస్తకాలతోపాటు, బాక్సింగ్ కోచింగ్‌కు అన్ని విధాలా సాయం చేశారు. దీంతోపాటు మల్లేష్ మాస్టర్ వద్ద కోచింగ్‌తో మిషన్ ఆన్ రింగ్‌గా మారాడు. వివిధ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు గెలిచే స్థాయికి ఎదిగాడు. రెండుసార్లు ప్రొఫెషనల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రపంచ చాంపియన్ అయిన అమీర్‌ఖాన్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నాడు వెంకటేశ్వర్లు. రక్షణ శాఖలో జవాన్‌గా ఉద్యోగం చేస్తున్నాడు, సెలవుల్లో బాక్సింగ్‌లో శిక్షణ తీసుకుంటూ వివిధ వేదికలపై రాణిస్తున్నాడు.

అంతర్జాతీయ స్థాయికి..

- ఇటీవల ఢిల్లీలో జరిగిన సూపర్ బాక్సింగ్ లీగ్‌లో 57.5 కేజీల కేటగిరీలో సిల్వర్ మెడల్ సాధించాడు. సినీనటులు సునీల్‌శెట్టి, రాణాల బాహుబలి బాక్సింగ్ టీమ్‌లో దక్షిణ భారతదేశం నుంచి ప్రాతినిథ్యం వహించిన ఏకైక ఆటగాడిగా గుర్తింపు పొందాడు.
- మూడుసార్లు ఆలిండియా నేషనల్ చాంపియన్ షిప్‌లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించాడు. 2013లో తమిళనాడు కాట్‌పాడ్‌లో సౌత్‌జోన్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ పొందాడు.
- వెస్ట్‌బెంగాల్ దుర్గాపూర్‌లో జరిగిన ప్రెసిడెంట్ కప్‌లో ప్రతిభ చూపాడు.



ప్రొఫెషనల్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జనవరి 15 నుంచి 30 వరకు బ్యాంకాక్‌లో 52 కేజీల విభాగంలో జరిగే ట్రైనింగ్ కమ్ ఫైట్‌కు అర్హత సాధించాడు వెంకటేశ్వర్లు. ఈ పోటీల్లో దేశం తరపున కేవలం ఇద్దరికి మాత్రమే చోటు దక్కింది. వెంకటేశ్వర్లు ట్రైనింగ్ కమ్ ఫైట్‌లో విజయం సాధించాలని ఆశిద్దాం.



అందని ద్రాక్ష!

"ద్రాక్ష అధికంగా సాగయ్యే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. ముఖ్యంగా ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో విస్తృతంగా పండించే వారు. అయితే కొన్నేళ్లుగా రైతులు ద్రాక్ష సాగుకు దూరంగా జరుగుతూ వస్తున్నారు.

ఐదారేళ్ల క్రితం వరకు ఇక్కడి ద్రాక్షను విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేవారు. ఇప్పుడు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రాష్ట్రంలో గణనీయంగా తగ్గిపోయిన ద్రాక్ష సాగు.. సంక్రాంతి తర్వాత మార్కెట్‌లోకి మహారాష్ట్ర సరుకు

గజ్వేల్ నుంచి యెన్నెల్లి సురేందర్:

తెలంగాణలో ద్రాక్ష సాగుకు ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాలే ఆధారం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా కొంత విస్తీర్ణం సాగయ్యేది. మొత్తంగా యేటా 50వేల ఎకరాలకుపైగా తోటలు సాగులోకి వచ్చేవి. ప్రత్యేకించి ఉమ్మడి మెదక్ జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం ద్రాక్ష సాగులో సింహభాగాన్ని ఆక్రమించేది. విదేశాలకు ఎగుమతి చేసే సీడ్‌లెస్ థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు ఈ ప్రాంత రైతులు ప్రధానంగా సాగుచేసేవారు. విదేశాలకే కాకుండా కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు కూడా ద్రాక్ష ఎగుమతయ్యేది. కానీ ఈ ఏడాది దిగుమతి చేసుకోవాల్సిందే.

మహారాష్ట్ర నుంచి 'ద్రాక్ష'..

మహారాష్ట్రలో జనవరి మొదటి వారం నుంచి తోటలు కోతకు వస్తుంటాయి. తెలంగాణ జిల్లాల్లో ఫిబ్రవరి చివరి వారంలో కోతకు వస్తాయి. ఒకవేళ ఇక్కడ అడపాదడపా థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు సాగు చేసినా అవి గోళీల్లా గుండ్రంగా ఉంటాయి. కానీ మహారాష్ట్రలో సూపర్ సోనాక, మానిక్‌చమన్ లాంటి రకాలు చిటికెన వేలు ఆకారంలో ఉండి మార్కెట్‌లో వినియోగదారుల్ని బాగా ఆకర్షిస్తున్నాయి. వీటి దెబ్బకు మన ద్రాక్ష తట్టుకోలేదు.

గణనీయంగా పడిపోయిన సాగు విస్తీర్ణం

2007, 2008 సంవత్సరాల్లో వాతావరణ ప్రతికూల పరిస్థితుల కారణంగా కోట్లల్లో నష్టపోయిన రైతులు ద్రాక్ష సాగంటేనే జంకే పరిస్థితి నెలకొన్నది. తెలంగాణలో అప్పట్లో 50,000 ఎకరాలకుపైగా ద్రాక్ష తోటలు సాగులోకి వస్తే... ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లా, రంగారెడ్డి జిల్లా కలుపుకొని వెయ్యి ఎకరాలు కూడా సాగులోకి రావడం లేదు. ద్రాక్షతోటల స్థానంలో కాస్త లాభసాటిగా ఉండే కూరగాయల సాగుపై దృష్టి సారించారు. సంక్రాంతి తర్వాత మహారాష్ట్ర సరుకు మార్కెట్‌లోకి వచ్చే అవకాశముంది. ఈ ఏడాది కిలో ధర రూ.60 వరకు పలకనుందని అంచనా.

'ఉదాహరణకు గజ్వేల్ నియోకవర్గంలో 2008లో **1500** ఎకరాల్లో ద్రాక్ష సాగులో ఉండగా అది 2009, 2010లో **150** ఎకరాలకు తగ్గిపోయింది. 2013–14లో **40** ఎకరాలకు పడిపోయింది. ప్రస్తుతం కూడా అదే పరిస్థితి నెలకొన్నది. ఉమ్మడి మెదక్ జిల్లా మొత్తంగా చూస్తే సాగులో ఉన్నది వంద ఎకరాల్లోపే. ఇక్కడ తొమ్మిదేళ్లక్రితం మూడు వేల ఎకరాల్లో 'ద్రాక్ష' సాగైంది.

2006 వరకు ఓకే.. ఆ తర్వాతే..

ఎకరా ద్రాక్ష తోట సాగు చేయాలంటే పదేళ్ల క్రితం కూలీలు, ఎరువులు, ఫంగీసైడ్స్, ఇతర అవసరాలు కలుపుకొని రూ. రెండు లక్షల వరకు పెట్టుబడి అయ్యేది. ప్రస్తుతం ఇది రెట్టింపైంది. ఇంత భారీ పెట్టుబడి పెట్టినా 2006 వరకు రైతులు లాభాలే గడించారు. 2007 నుంచి ద్రాక్ష తోటల సాగుకు సంబంధించి సీను ఒక్కసారిగా మారిపోయింది. ద్రాక్షతోటలు సాధారణంగా జనవరి రెండో వారం నుంచి ఏప్రిల్ నెలలో కోతకు వస్తుంటాయి. ఈ క్రమంలో 2007, 2008 సంవత్సరాల్లో సరిగ్గా కోతల సమయాల్లోనే అకాల వర్షాలు కురిశాయి. 2008లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. మార్చి 23 నుంచి 31 వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఈ పరిణామం వల్ల ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలు మండలాల్లోనే కాకుండా రాష్ట్రంలో సాగవుతున్న ద్రాక్ష తోటలకు ఫంగస్ సోకి పళ్లన్నీ విషతుల్యమయ్యాయి. ఈ పరిస్థితుల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

మహారాష్ట్రలో ప్రభుత్వం అండ..

మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి ద్రాక్ష రైతులను ప్రోత్సహిస్తున్నది. కొత్తగా ద్రాక్ష సాగుకు సిద్ధమయ్యే రైతులకు బ్యాంక్ రుణం, ఫంగీసైడ్స్, ఫెస్టిసైడ్స్, ఆధునిక పరికరాలు, పందిరి అల్లడానికి వైరు, డ్రిప్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నది. ఒక వేళ రైతులు నష్టపోతే ఎకరాకు రూ. లక్ష వరకు పరిహారాన్ని అందిస్తున్నది. అంతేకాకుండా బ్యాంకుల్లో పంట రుణాలను రెన్యూవల్ చేస్తున్నది. వీటన్నింటికి తోడు రైతులకు మంచి మార్కెటింగ్ సౌకర్యాన్ని సైతం కల్పిస్తోంది.



వెండితెర



హలో : నవ్య
ఎంసీప : కిశోర్
ఒక్కక్షణం : తేజా మూవీమ్యాక్స్
టెన్ : అలంకార్
ప్రాజెక్టు–2 : తిరుమల(వీఆర్డీఆర్)
షో వేళలు : ఉ–11.30, మ–2.30, సా–6.30, రా–9.30గంటలకు.

నిబద్ధతతో పనిచేయాలి



క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, ఉపాధ్యాయులు

చివ్వెంల : ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలని ఎంపీపీ కల్వగిరి యశోద అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన టీఎస్ పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తూ భావిపౌరులుగా తిర్చిదిద్దాలని కోరారు. పదవ తరగతి ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని, వెనుక బడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నూకల వెంకట్‌రెడ్డి, కందూరి శివశంకర్ ప్రసాద్, చెరుకు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు బొల్లు రాములు, ప్రధాన కార్యదర్శి తంగెళ్ల జితేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు చింత మళ్ల వెంకటి, ప్రధాన కార్యదర్శి పి.విష్ణుకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు వై.శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్కూరి దయాకర్ రెడ్డి, సత్తిరెడ్డి, కోటయ్య, కృష్ణ, సూర్యానారాయణ, వెంకట్ రెడ్డి, రవీందర్, మురళి, నరేంద్రబాబు, సౌజన్య, సుజాత, భాగ్యలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధిలో ఎస్‌ఎంసీల పాత్రే కీలకం



మాట్లాడుతున్న ఎంపీపీ భూక్య పద్మ

పెన్‌పహాడ్ : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో పాఠశాల యాజమాన్య కమిటీల పాత్రే కీలకమని ఎంపీపీ భూక్య పద్మ, జెడ్పీటీసీ పిన్నెని కోటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం ఎమ్మార్సీ భవనంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు, సభ్యులకు, ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతినెలా నిర్వహించే స్కూల్ సమావేశాలకు యాజమాన్య కమిటీ సభ్యులు హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో ఎస్‌ఎంసీ చైర్మన్లు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్పంచ్ బోరును సీజ్ చేయాలి



బోరును చూపిస్తున్న రైతు

సూర్యాపేటరూరల్ : రామన్నగూడెం సర్పంచ్ నాగేశ్వరరావు నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయభూమిలో వేసిన బోరును సీజ్ చేయాలని సపావట్‌తండాకు చెందిన గిరిజన రైతు రాత్లా రెడ్యా విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని రామన్నగూడెం గ్రామ శివారులో తన భూమి లో ఉన్న బోరు వెంట సర్పంచ్ నాగేశ్వరరావు వేసిన బోరు వద్ద రెడ్యా ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పం చ్‌కు ఉన్న ఐదు ఎకరాల భూమిలో రెండు బోర్లు ఉన్నాయని, పొలం సాగుకు సరిపడా నీరున్నప్పటికీ కావాలని రాత్రికి రాత్రేనా బోరు వెంట ఆయన మరోబోరు వేసి మోటార్ బిగించారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రస్తుతం తన బోరు పోయకపోవడంతో సాగు చేసిన వరిపొలం ఎండిపోతుందన్నారు. ఈవిషయమైన సూర్యాపేట ఆర్డీఓ, తహసీల్దార్‌లకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించ లేదన్నారు. ఆర్డీఓ కార్యాలయం ఎదుట కుటుంబసభ్యులందరం ఆత్మహత్య చేసుకుంటామన్నారు.

భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

దురాజ్‌పల్లి : నలబై మూడేళ్ల క్రితం పేదలకు ఇచ్చిన భూములను ఇతరులకు కేటాయించడం, తమ భూముల్లో జరుగుతున్న ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామానికి చెందిన బాధితులు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భఃగా బాధితులు మాట్లాడుతూ 1975 సంవత్సరంలో గ్రామంలో భూముల్లేని, దళిత ఇతర రైతులకు గ్రామ సర్వేనంబర్ 72లో గల ప్రభుత్వ భూమిని 12 మందికి ఒక్కొక్కరికీ 20గుంటల చొప్పున ఇచ్చారన్నారు. ఈ భూమిని చదును చేసుకొని కొంతకాలంగా వ్యవసాయం చేస్తున్నామన్నారు. అయితే కొందరు వ్యక్తులు అక్రమంగా పట్టాలు మార్పిడి చేసి మా భూములపైకి వస్తున్నారని, మరికొందరికి రెవెన్యూ రికార్డుల్లో 10గుంటలు మాత్రమే ఉన్నట్లుగా చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామంలో గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న బోర్ నీటిని వ్యవసాయానికి వినియోగిస్తున్నారని, దీనిపై కార్యదర్శికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు దాసరి భిక్షం, గంగాధరి యాదయ్య, గడ్డం శ్రీశైలం, నర్ర గోపాల్, సూరారపు అర్వయ్య పాల్గొన్నారు.

సర్వేకు సహకరించాలి : వేల్పుల



మాట్లాడుతున్న వేల్పుల వెంకన్న

చివ్వెంల : సామాజిక న్యాయం సమగ్రాభివృద్ధి కోసం మండంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై మంగళవారం నుంచి చేపట్టిన సర్వేకు ప్రజలంతా సహకరించాలని టీమాస్ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు వేల్పుల వెంకన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 93 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనారిటీ వర్గాలకు సామాజిక న్యాయం జరగాలన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం కార్యవర్గ సభ్యులు, గుద్దేటి చిన వెంకన్న, పల్లేటి వెంకన్న, కొండేటి ఉపేందర్, బానోతు రాజేందర్, బచ్చలకూరి రాంచరణ్, కొల్లూరి బాబు, కోడి యల్లయ్య, కోనేటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

ఆత్మకూర్(ఎస్) : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం మండలంలోని నెమ్మికల్లు గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి గుల్ల వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం సర్వీస్ రూల్స్‌ను రూపొందించి పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.ధారాసింగ్, సంఘం మండల అధ్యక్షుడు బానోత్ వెంకన్న, ప్రధాన కార్యదర్శి చిలక రమేష్, అక్షపతి, కె.ప్రసాద్, బి.రాధాకృష్ణ, జానిమియా, సీహెచ్. అనసూయ, వి.సులోచన, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

టీజేఏసీ గ్రామ కమిటీ ఎన్నిక

ఆత్మకూర్(ఎస్) : మండలంలోని కందగట్ల గ్రామంలో మంగళవారం టీజేఏసీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామశాఖ కన్వీనర్‌గా నెర్సు యల్లేష్, కోకన్వీనర్‌గా కట్ల శ్రీకాంత్, బోనగిరి మహేష్, బచ్చలకూరి నాగయ్య, అర్రూరి లింగయ్య, కట్ల సాయి, పాతకొట్ల వినోద్‌లను సభ్యులుగా ఎన్నికయ్యారు. టీజేఏసీ జిల్లా కన్వీనర్ కుంట్ల ధర్మార్జున్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ తండు నాగరాజు, మండల కన్వీనర్ కుంచం సైదులు పాల్గొన్నారు.

బాలరాజు జన్మదిన వేడుకలు

సూర్యాపేటటౌన్ : విద్యార్థి జేఏసీ, బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ జన్మదిన వేడుకలను ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సూర్యాపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసి రక్తదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ భద్రబోయిన సైదులు రాంబాబు, సింగారపు సైదులు, సాయి, పవన్, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

ఆత్మకూర్(ఎస్) : ఎస్సీ వర్గీకరణ కోసం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలనిఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు ముల్కలపల్లి రవిమాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేసి మాట్లాడుతూ రేపటినుంచి పంచాయతీల దిగ్బంధనం చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పల్లెల హుస్సేన్, నవీన్, గంగరాజు, చెన్నయ్య, వెంకన్న, శ్రీను, సుమన్ ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

పెన్‌పహాడ్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం నిరంతరం పోరాడుతుందని సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటి సర్వేను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో చింతం వెంకటేశ్వర్లు, గుర్రం గోపాల్‌రెడ్డి, పుల్లయ్య, రవి, దాసరి మైసయ్య, లక్ష్మి, అడివయ్య, పీరయ్య పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



పేరు : ఎన్. నాగేశ్వర్‌రావు
అంశం : ట్రాఫిక్ సమస్య
హోదా : డీఎస్పీ, సూర్యాపేట



సూర్యాపేట క్రైం :

ప్రశ్న : సూర్యాపేట పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణకు ఎలాంటి చర్యలు చేపట్టబోతున్నారు..?

జవాబు : ఎక్కువగా రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఇప్పటికే బారీకేడ్లు ఏర్పాటుచేసి వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాం.

ప్రశ్న : వన్‌వేలు ఏర్పాటుచేసే అవకాశం ఉందా..?

జవాబు : పూలసెంటర్, పీఎస్సార్‌సెంటర్, కూరగాయల మార్కెట్‌రోడ్డులో వన్‌వేలు ఏర్పాటు చేస్తాం. ఈ ప్రాంతాల్లో అధికంగా ట్రాఫిక్ ఉంది. ట్రాఫిక్ పోలీసులు ఎప్పటికప్పుడుట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు.

ప్రశ్న : దుకాణదారులకు సూచనలు చేస్తున్నారా..?

జవాబు : పట్టణంలో వ్యాపారులకు సూచనలు చేశాం. ముఖ్యంగా తమ దుకాణాల ముందుకు వచ్చే వినియోగదారులకు వాహనాలను రోడ్లపైపార్కింగ్ చేయవద్దని చెబుతున్నాం. అంతేకాకుండా దుకాణాల ఎదుట కోన్స్‌ను ఏర్పాటు చేసుకొని ఆ కోన్స్‌లోపలి భాగంలోనే పార్కింగ్ చేసుకోవాలని సూచనలు చేస్తున్నాం. దానిని విస్మరిస్తే జరిమానాలు విధిస్తాం.

ప్రశ్న : ప్రజలకు మీరిచ్చే సూచనలు ఏమిటి.?

జవాబు : పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటుచేయబోయే వన్‌వే ప్రయాణాలకు ప్రజలు సహకరించాలి. ఆ ప్రయాణాలకు అలవాటు పడకపోతే ట్రాఫిక్ తీవ్రతరం కానుంది.

చివ్వెంల వీఆర్‌ఏ భిక్షం మృతికి సంతాపం

చివ్వెంల : గుండెపోటుతో వీఆర్‌ఏ మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం చివ్వెంలలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. చివ్వెంల గ్రామ రెవెన్యూ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గ్రామానికి చెందిన వీఆర్‌ఏ ఇట్టమళ్ల భిక్షం(55) మంగళవారం సాయంత్రం గుండెపోటుతో అస్వస్థతకు గురై మృతి చెందాడు. మృతదేహాన్ని తహసీల్దార్ రమణారావు, వీఆర్‌ఓలు దాసరి శ్రీనివాస్, శాంతయ్య, కృష్ణ. జితేందర్‌రెడ్డి, నాగలింగం, షాబుద్దీన్‌లు సందర్శించి నివాళులర్పించి సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబానికి తహసీల్దార్ రూ.10 వేలు ఆర్థికసాయం చేశారు. కాగా మృతుడికి కుమారుడు ఉన్నాడు.

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల



సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\angle B = \angle B$ (ఉమ్మడి కోణం)

$\angle BQP = \angle BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

ΔPQB ~ ΔCDB అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

ΔPQD~ΔABD

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$

$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ **గమనిక:** ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= 4x–3, AE=8x–7, BD= 3x–1, CE= 5x–3 అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.



5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)


'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'

లంబకోణ త్రిభుజం ΔABCలో

∠B =90⁰ అయితే..


$(AC)^2 = (AB)^2+(BC)^2$



మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..

దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.

నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.

పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం AC = x మీ. అనుకుంటే..

పటం నుంచి AE = 24 మీ.,

CE = CD–DE =12 – 5 = 7 మీ.


లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం

$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$

$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$

∴ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.



జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి

$(AQ)^2=(AC)^2 + (QC)^2$,

$(BP)^2 = (BC)^2 + (CP)^2$


$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$

$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$

$= AB^2 + PQ^2$

(∵లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$, $PQ^2= PC^2+ QC^2$)

3.



పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..

$(AC)^2+(BD)^2 =$

$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$

రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి

$(AC)^2+(BD)^2=$

$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$

$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$


$\Rightarrow 576+100 = 4(AB)^2$

$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$

∴AB = 13 సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. (∵$13^2 = 5^2 + 12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ., AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.

13 సెం.మీ. పొడవున్న భుజానికి



గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి × ఎత్తు

$=\frac{1}{2}\times BC\times AC = \frac{1}{2}\times 5\times 12 = 30cm^2$

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి×ఎత్తు

$=\frac{1}{2}\times AB\times CD = \frac{1}{2}\times 13\times p$


$\Rightarrow \frac{1}{2}\times 13\times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$

= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి


i) pc= ab,

ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. 2√a సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad



టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ - ఇంగ్లిష్
ప్రత్యేకం

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.


Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.



Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: ***(AP TET - 2015)***

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3) Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.

Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.


Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.


కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



బాలికలకు 'ఆరోగ్య' కిట్లు

- కేజీబీవీ, మోడల్‌స్కూల్ విద్యార్థినులకు రూ.260విలువ గల 15వస్తువుల సరఫరా
- జిల్లాలోని 18కేజీబీవీ, 9మోడల్ స్కూళ్ల విద్యార్థినులకు ప్రయోజనం



సూర్యాపేట : రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేపడుతున్న చర్యల్లో భాగంగా పేద, మధ్య తరగతి విద్యార్థులు విద్యనభ్యసించే కస్తూరిబా, మోడల్‌స్కూళ్లలోని విద్యార్థినుల కోసం వినూత్న పథకానికి స్వీకారం చుట్టింది. ఈ పథకంలో భాగంగా అందించే ఆరోగ్య పరిశుభ్రత కిట్‌ను మంగళవారం సూర్యాపేటలో ప్రారంభించారు. బాలింతలకు అందిస్తున్న కేసీఆర్ కిట్ పథకానికి విపరీతమైన స్పందన లభించడంతో అదే తరహాలో విద్యార్థినులకు ఆరోగ్య పరిశుభ్రత కిట్‌ను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకాన్ని కస్తూరిబాగాంధీ విద్యాలయం, మోడల్‌స్కూళ్ల విద్యార్థినుల కోసం ప్రవేశపెట్టారు. విద్యార్థినులకు గతంలో రూ.100 చొప్పున ఇచ్చే కాస్మొటిక్ చార్జీల స్థానంలో ఈ కిట్‌ను అందించడం పథకం ముఖ్య ఉద్దేశం. కాస్మొటిక్ చార్జీలు విద్యార్థులకు సరిగ్గా అందక దుర్వినియోగం కావడం, అందినా వాటిని విద్యార్థులు కొనుగోలు చేయకపోవడం లాంటి కారణాలతో ఈ పథకాన్ని ఏర్పాటు చేశారు. రూ.260 విలువగల సుమారు 15 వస్తువులను ఆరోగ్య పరిశుభ్రత కిట్ ద్వారా అందించనున్నారు. ఆయా విద్యాలయాల్లో విద్యనభ్యసించే విద్యార్థులు అనారోగ్యాల పాలుకాకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రతినెలా వీరికి ఈ కిట్‌లను అందించనుంది. ఈ పాఠశాలల్లో విద్యనభ్యసించే వారంతా పేద విద్యార్థులే కావడంతో సొంతంగా వారి తల్లిదండ్రులు కాస్మొటిక్స్ కొనుగోలు చేసే స్థోమత లేకపోవడంతో ప్రభుత్వమే వారికి అందించాలని నిర్ణయించింది. ఈ పథకం ద్వారా జిల్లాలోని 18కేజీబీవీ పాఠశాలల్లో విద్యనభ్యసించే 2975 మంది విద్యార్థినులు, 9మోడల్‌స్కూళ్లలో విద్యనభ్యసించే 900 మంది విద్యార్థినులు లబ్ధిపొందనున్నారు.

కిట్లు అందజేత

సూర్యాపేట : పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో కేసీ ఆర్ కాస్మొటిక్ కిట్లను జి ల్లా జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డి మంగళవారం అం దజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎస్.సంజీవరావు, ఎండీ. అంజద్‌ఖాన్, ఎం.విజయభాస్కర్, కె.కవిత పాల్గొన్నారు.

కిట్‌లో అందించే వస్తువులు ఇవే..

వస్తువుల పేర్లు	బరువు	పరిమాణం	కంపెనీ/బ్రాండ్‌పేరు
స్నానం సబ్బులు	75గ్రాములు	4	ఐటీసీ సెవలాన్
క్లాత్‌వాష్ డిటర్జెంట్ సబ్బులు	150గ్రాములు	2	ట్రిపుల్‌ఎక్స్
షాంపోలు	6మిలీలీటర్లు	24	వాటికాడాబర్
కొబ్బరినూనె	175మిల్లీలీటర్లు	1	డాబర్‌అన్మోల్
పౌడర్	50గ్రాములు	1	సంతూర్/డ్యాజిలర్
టూత్‌పేస్ట్	100గ్రాములు	1	డాబర్
టూత్ బ్రష్‌ఫ్లెక్సీ	మీడియం	1	అజయ్
టంగ్‌క్లీనర్	మీడియం	1	గుడ్‌మార్నింగ్
దువ్వెన	మీడియం	1	గుడ్‌మార్నింగ్
బొట్టుబిల్లలు75–90	స్మాల్	1	ఐటెక్స్
రిబ్బన్లు	2.5మీటర్లు	2	లోకల్
రబ్బరుబ్యాండ్లు	మీడియం	2	లోకల్
నాప్‌కిన్స్	రెగ్యులర్	18	వండర్
దోమల నివారణ కాయిల్స్	35మిల్లీలీటర్లు	1	డీఎన్‌డీ
హ్యాండ్‌వాష్	182మిల్లీలీటర్లు	1	ఐటీసీ సెవలాన్

భూ సేకరణ వేగవంతం చేయాలి


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

దురాజ్‌పల్లి : రాష్ట్ర వ్యాప్తంగా అని జిల్లాల్లోని ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనులను వేగవంతం చేయాలని నీటి పారుదల ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.జోషి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. అధికారులు వచ్చే మార్చి వరకు ప్రాజెక్టులకు సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలు రెండు రోజుల్లో తమ కార్యాలయానికి పంపించాలని సూచించారు. అన్ని జిల్లాల ప్రాజెక్టుల వివరాలను సిద్ధం చేసి పంపించాలని తెలిపారు. భూ సేకరణ కింద భూ నిర్వాసితులకు పరిహారం వెంటనే అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సురేంద్రమోహన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా భూసేకరణ కింది 102.2 ఎకరాలు సేకరించామని, వాటిలో 94.19 ఎకరాలకు పరిహారం అందించినట్లు తెలిపారు. మిగిలిన 7.22 ఎకరాల భూ నిర్వసితులకు త్వరలో అందేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కాన్ఫరెన్స్‌లో జిల్లా సంయుక్త కలెక్టర్ సంజీవరెడ్డి, కోదాడ డివిజనల్ అధికారి భిక్షునాయక్, ఏఓ ప్రద్యుమ్న, అధికారులు పాల్గొన్నారు.

బుధవారం | జనవరి | 3 | 2018 సాక్షి

సాగర్ డ్యాం



- లాఠీకర్రల మాటున సాగర్ డ్యాం భద్రత
- సిబ్బంది కొరత.. అత్యాధునిక ఆయుధాలు కరువు
- డ్యాం భద్రతపై పెదవి విరుస్తున్న కేంద్ర నిఘా విభాగాలు

సాక్షి ఫోకస్

బహుళార్థసాధక ప్రాజెక్టు అయిన నాగార్జునసాగర్‌లో నిఘా నిద్రావస్థలో ఉంది. తీవ్రవాదుల హిట్‌లిస్టులో ఉన్న ఈ మానవ నిర్మిత ప్రాజెక్టు చిత్రాలు గతంలోనే పాకిస్తాన్ ఉగ్రవాదుల వద్ద లభ్యమయ్యాయి. భద్రతపై ప్రతి సంవత్సరం కేంద్రనిఘావిభాగం(ఇంటలిజెన్స్‌బ్యూరో) కేంద్రపారిశ్రామిక భద్రతాదళం (సీఐఎస్ఎఫ్) రాష్ట్ర భద్రతకు సంబంధించిన(ఎస్‌బీ) దళాలు ఎప్పటికప్పుడు సాగర్‌ను సందర్శిస్తూనే ఉన్నాయి. భద్రతపై సూచనలు చేయడంతో పాటు ఎలాంటి తీవ్రమైన సంఘటనలు జరిగినా ఎదుర్కోవడానికిగాను రెక్కి నిర్వహించి వెళ్తుంటాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంత ముందుచూపుతో ఉంటున్నప్పటికీ ఇక్కడ రక్షణగా ఉంటున్న ఎస్‌పీఎఫ్ (ప్రత్యేక రక్షణ దళం)సిబ్బంది వద్ద కేవలం లాఠీ కర్రలే తప్ప ఎలాంటి ఆయుధాలు లేవు. వారికి విశ్రాంతి తీసుకోవడానికి కాదు కదా కనీసం మలమూత్రాలు విసర్జించడానికి వసతులులేవు. దీనిపై కేంద్ర నిఘా విభాగాలు పెదవి విరుస్తున్నాయి.

నిద్రావస్థలో నిఘా..

నాగార్జునసాగర్ :

నాగార్జునసాగర్ డ్యాం, ఇక్కడ ఉన్న జలవిద్యుత్ కేంద్రాలు తీవ్రవాదుల హిట్‌లిస్టులో ఉన్నాయన్నది ఇప్పటి మాటకాదు.. ఇది దశాబ్ద కాలం క్రితం నాటిది. సిమి, హిజ్బుల్ ముజాహిద్దీన్ వంటి తీవ్రవాద సంస్థలు డ్యాం పేల్చివేతకు కుట్ర పన్నాయని తగిన భద్రతాచర్యలు తీసుకోవాలని అప్పుడే కేంద్ర ఇంటలిజెన్స్ నిఘావర్గాలు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం డ్యాం భద్రతను స్పెషల్ ప్రొటక్షన్ పోర్స్(ఎస్‌పీఎఫ్)కు అప్పగించి చేతులు దులుపుకుంది.

150మందికి 75మంది సిబ్బంది

కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టుల్లో అతిపెద్దదైన జలాశయం నాగార్జునసాగర్. రెండు తెలుగు రాష్ట్రాల మధ్యన ఉంది. దీని భద్రతకు గాను సుమారు 150 మంది సాయుధులైన సిబ్బంది అవసరం. కాని కేవలం 75 మంది సిబ్బంది లాఠీ కర్రలతో భద్రతను చేకూర్చారు.



ప్రధాన డ్యాం మెయిన్‌గేట్లకు ఇరువైపు

పనిచేయని రిమోట్‌గేట్లు

ప్రధాన డ్యాం మెయిన్‌గేట్లకు ఇరువైపులా,ఎర్తుడ్యాంకు ఇరువైపులా రిమోట్ గేట్లను ఏర్పాటు చేశారు. అవి మున్నాళ్లలోనే పాడయ్యాయి. ఆగేట్లను ఎస్‌పీఎఫ్ సిబ్బంది చేతితో నెట్టి ఆపరేట్ చేస్తున్నారు. సాగునీటిశాఖ అధికారులకు కనీసం ఆగేట్లకు మరమ్మతులు చేయిద్దామన్న ద్యాస కూడా లేదని, ఎడమకాలువ వద్ద ఏర్పాటు చేసిన సిబ్బంది వెళ్లేద్వారం పూర్తికాక ముందే అధికారులు కంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించారు. నేటికి ఆ ద్వారం అలాగే ఉంది. వాహనాలు వెళ్లే పెద్దగేటు ద్వారానే సిబ్బంది లోపలకు వెళ్తున్నారు.



ఎర్తుడ్యాం ముఖద్వారం గేటు కదలకపోవడంతో నెట్టుతున్న ఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్

పలుమార్లు కేంద్ర, రాష్ట్ర నిఘా సంస్థలు డ్యాం అధికారులకు ఇచ్చిన సూచనల మేరకు కొన్ని చోట్ల గార్డు రూములు నిర్మించారు. వాటిలో మరుగుదొడ్లు నిర్మించలేదు. సిబ్బంది విశ్రాంతి తీసుకోవడానికి ఎలాంటి వసతులు లేవు.

ప్రస్తుతం తీసుకున్న చర్యలివే..

మెయిన్‌డ్యాంతో పాటు ప్రధాన ప్రాంతాల్లో జలాశయం చుట్టు గోడలు నిర్మించారు. ఆగోడపై నుంచి ఎక్కడానికి వీలు లేకుండా విద్యుత్ కంచెను ఏర్పాటు చేశారు. ఈ కంచె వెంట 24గంటలు వాహనాల్లో గస్తీ తిరగడానికి రోడ్లు ఏర్పాటు చేయలేదు. డ్యాంపై సీసీ కెమెరాలు మూడింటిని ఏర్పాటు చేశారు. వాటిపనితీరును నమోదు చేయడం లేదు.



సాగర్‌డ్యాంపై ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

గార్డురూములను పెంచాలని ప్రతిపాదన

ప్రస్తుతం గార్డు రూములు ప్రధాన డ్యాంకు ఇరువైపుల, దిగువన420, 515గ్యాలరీలకు ఇరువైపులా స్పిల్‌వే దగ్గరకు వెళ్లే దారి వద్ద, ఎర్తుడ్యాంకు ఇరువైపుల, డైవర్షన్ టన్నల్ వద్ద ,ఎడమకాలువ హెడ్‌రెగ్యులేటర్ వద్ద గార్డు రూములను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 11 ఉన్నాయి ఇంకా వీటి సంఖ్యను మరో ఐదు పెంచాలనే ప్రతిపాదనలు ఉన్నాయి.

డ్యాం భద్రంగా ఉండాలంటే..

డ్యాం భద్రతకు పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలి. అత్యాధునికమైన ఆయుధాలు ఇవ్వాలి. డ్యాంపై మెటల్ డిటెక్టర్లు, సెర్చ్‌లైట్లు, వైకిల్ రిసర్చ్ మిర్రర్లు, బైనాక్యులర్లు, నైట్‌గాగూల్స్‌విజన్, అత్యంత వెలుతురు నిచ్చే మెర్క్యూరి డ్యాం లైట్లు ఏర్పాటు చేయాలి. నదిగుండా వచ్చే తీవ్రవాదుల ముప్పును ఎదుర్కొనేందుకు స్పీడ్‌బోట్లు, వాచ్‌టవర్స్, నిఘాపరికరాలు, అందుబాటులోకి తెచ్చి ఏర్పాటు చేసిన సీసీకెమెరాలను పనిలోకి తీసుకురావాలి. వీటిని ఏర్పాటు చేయడంతో పాటు ఎస్‌పీఎఫ్ సిబ్బందికి ఎప్పటికప్పుడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసే శత్రు దాడులపై అవగాహన కల్పిస్తూ శిక్షణనిస్తుండాలి.


రక్షణ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అత్యాధునిక ఆయుధాలు ఇచ్చే మాట అటుంచితే సంప్రదాయ ఆయుధాలు కూడా అందుబాటులో లేవు. వాకీటాకీలు, లాఠీకర్రలు మినహాయిస్తే ఎస్‌పీఎఫ్ సిబ్బంది వద్ద ఎలాంటి అత్యాధునిక ఆయుధాలు లేవు. సాగర్‌డ్యాం పూర్తిగా నల్లమల అటవీప్రాంతంలో ఉంది. కృష్ణానది పరీవాహక ప్రాంతం చుట్టు కూడా దట్టమైన నల్లమల అడవులే ఉన్నాయి. అంతే

ప్రాజెక్టు రక్షణకు లాఠీకర్రలే దిక్కు..

కాదు గతంలో మావోయిస్టుల ప్రాబల్యం పూర్తిస్థాయిలో ఉండేది. ఈ నేపథ్యంలో ఎస్‌పీఎఫ్ సిబ్బందికి ఆయుధాలు ఇస్తే మావోయిస్టులు అపహరించుకుపోయే ప్రమాదం ఉందని నిఘావర్గాలు హెచ్చరించాయి. దీంతో ఎస్‌పీఎఫ్ సిబ్బంది వద్ద ఉన్న ఆయుధాలను నల్లగొండ ఎస్‌పీ కార్యాలయానికి తరలించారు. నల్లగొండ జిల్లాలోని కృష్ణపట్టెదళం గుంటూరు జిల్లాలోని పలనాడు దళం పూర్తిగా కనుమరుగయ్యాక ఈప్రాంతంలో మావోయిస్టుల ప్రాబల్యం తగ్గుతూ వచ్చింది. జిల్లాకు చెందిన మావోయిస్టులు ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్నప్పటికీ జిల్లాలో ఎలాంటి కార్యకలాపాలు లేవని ఎస్పీ ఇటీవల మావోయిస్టులు లేని జిల్లాగా నల్లగొండను ప్రకటించారు. గతంలో ఎస్‌పీఎఫ్ దళాలకు ఆయుధాలు ఇచ్చే విషయంపై గుంటూరు, నల్లగొండ జిల్లాల ఎస్పీలు రాష్ట్ర నిఘా విభాగాల అధికారులు పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. అయినప్పటికీ వారు ఒక నిర్ణయానికి రాలేకపోయారు. దేశంలో ఎక్కడైన ఉగ్రవాద చర్యలు జరుగగానే ఉలిక్కిపడి అప్పటికప్పుడు నల్లగొండ, గుంటూరు జిల్లాల నుంచి సాయుధులైన పోలీసులతో వారం రోజుల పాటు భద్రతను చేకూర్చడం తర్వాత షరామామూలుగానే పరిస్థితులు మారిపోతున్నాయి.

సీఐఎస్ఎఫ్ ఆధీనంలోకి మారితేనే పూర్తి భద్రత....?

రాష్ట్ర విభజన నేపథ్యంలో కృష్ణా, గోదావరి రివర్ బోర్డులు కాగితాలపై ఏర్పాటయ్యాయి. ప్రాజెక్టుల రక్షణతో పాటు కాల్వల రక్షణకు గాను సీఐఎస్ఎఫ్ దళాలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. వారు ఆయా ప్రాజెక్టులు, కాల్వలను చూసివెళ్లారు. 300 మంది సిబ్బంది అవసరమని చెప్పారు. వారికి కావాల్సిన వసతులు, వాహనాలు కార్యాలయాలు వారి పిల్లల చదువులకు పాఠశాల వసతులు తదితర అన్ని ఏర్పాట్లకు గాను సంవత్సరానికి రూ.100కోట్లు అవసరమని అంచనా వేసి చెప్పారు. ఈ ప్రతులను రెండు రాష్ట్రాలకు పంపారు. ఇరురాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈఖర్చును కేంద్రాన్నే అడగమని లేఖలు రాశారు. రక్షణ కాకుండా రివర్‌బోర్డు పూర్తిస్థాయిలో ఏర్పాటు కావడానికి కార్యాలయాలు క్యాడర్ సిబ్బంది, వాహనాలు తదితర ఖర్చులే తడిసి మోపెడయ్యేలా ఉందని రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తున్నాయి. ఇలాంటి దశలో పారిశ్రామిక రక్షణ దళం రావడమనేది కొంత ఆలస్యమయ్యే అవకాశాలున్నాయని కేంద్ర ప్రభుత్వం భరించేలా చర్యలు తీసుకుంటే త్వరితగతిన వచ్చే అవకాశాలుంటాయని డ్యాం అధికారులు అంచనా వేస్తున్నారు.





చేనేత కళాకారులకు ప్రత్యేక గుర్తింపు..



- ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన ద్వారా నైపుణ్యం కలిగిన కళాకారులకు శిక్షణ
- సర్టిఫికెట్లను అందజేయనున్న కేంద్రం

భూదాన్‌పోచంపల్లి(భువనగిరి) :

డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థికి పూర్తి కాగానే పట్టా వస్తుంది.. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వ్యక్తిని డ్రైవర్‌గా గుర్తిస్తాం.. కానీ ఎంతో నైపుణ్యం కల్గి ఉన్న చేనేత కళాకారులకు మాత్రం ఎలాంటి గుర్తింపు లేక కార్మికులుగానే మిగిలిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలకు ఎంతో గుర్తింపు ఉంది. ఖైరతాబాద్ వినాయకుడికి భారీ కండువాలు, ఇటీవల ప్రపంచ తెలుగు మహాసభల్లో పట్టు శాలువాలు, అమెరికా, యూరప్ తదితర దేశాలకు ఎగుమతులు చేసే స్కార్ఫ్‌లతో జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి వచ్చింది. కాని ఆ వస్త్రాలను నేసిన కార్మికుడికి మాత్రం గుర్తింపు లేదు. అందుకే కేంద్ర ప్రభుత్వం స్కిల్ ఇండియా నినాదంతో ముందుకెళ్తూ వృత్తిలో నైపుణ్యం కల్గిన చేనేత కళాకారుల్లో దాగి ఉన్న వృత్తి నైపుణ్యాలను గుర్తించి, వారికి భరోసా కల్పించడానికి మరో పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన పథకం ద్వారా నైపుణ్యాలు కల్గిన కళాకారులను గుర్తించి, తగిన శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను అందజేయనున్నారు. అంతేకాక సమాజంలో కళాకారులుగా ప్రత్యేక గుర్తింపు, హోదా ఇవ్వనుంది.

వృత్తికి గుర్తింపు...

రికగ్నేషన్ ఆఫ్ ప్రయిర్ లెర్నింగ్(ఆర్‌పీఎల్) ద్వారా చేనేత కార్మికుడిలో దాగి ఉన్న అసాధారణ వృత్తి నైపుణ్యాలను గుర్తిస్తారు. మగ్గం నేయడం, రంగులద్దకం, జాక్వార్డ్ డిజైన్స్, కలంకారీ, ఇక్కత్ తదితర కళల్లో ఎందులో ప్రావీణ్యం కల్గి ఉన్నాడో పరిశీలిస్తారు. తర్వాత పునఃశ్చరణ తరగతులను నిర్వహించి వారి నైపుణ్యాలను అంచనావేస్తారు. తదనంతరం వీరికి ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన పథకం ద్వారా ఉచిత శిక్షణ ఇచ్చి వారి నైపుణ్యాలను మరింత మెరుగుపరుస్తారు. శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రమాణిక సర్టిఫికెట్స్‌ను పంపిణీ చేస్తారు.

పథకానికి అర్హులు వీరే..

- ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా కల్గిన ప్రతి చేనేత కార్మికుడు, కళాకారుడు ఈ పథకంలో చేరవచ్చు.
- మగ్గం, రంగులద్దకం, ఇతర ఏదేని వృత్తి నైపుణ్యంలో కనీసం 6 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.

ప్రయోజనాలు ఇవే..

- భారత ప్రభుత్వం ఇచ్చే ప్రామాణిక ధృవీకరణ పత్రం, గుర్తింపు కార్డు ద్వారా ఆ కార్మికుడు, కళాకారుడికి సమాజంలో గుర్తింపు, హోదా లభిస్తుంది.
- ప్రధానమంత్రి ముద్రయోజన యోజన కింద వారు సులభంగా రుణాలు పొందే అవకాశం ఉంటుంది.
- పునఃశ్చరణ కార్యక్రమంలో పాల్గొన్న, ఉత్తీర్ణులైన ఒక్కొక్కరికి రూ. 500లు చెల్లించనున్నారు.

ఉమ్మడి జిల్లాలో 7వేల మందికి...

యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 5 వేల మగ్గాలు, నల్లగొండ జిల్లాలో 1,918, సూర్యాపేట జిల్లాలో 60 మగ్గాలు ఉన్నాయి. వీటికి జియో ట్యాగింగ్ కూడా పూర్తి చేశారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 7వేలకు పైగా చేనేత కళాకారులకు ప్రధాన మంత్రి కౌశల్ వికాస యోజన పథకం కింద శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. చేనేత ప్రభావితం గల పోచంపల్లి, చౌటుప్పల్, కోయలగూడెం, రామన్నపేట, మోత్కూర్, ఆలేరు, రాజాపేట, భువనగిరి, నారాయణపురం, చండూర్, గట్టుప్పల్ తదితర మండలాల్లో గల చేనేతసహకార సంఘాలు, ఇతర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను ఇప్పిస్తున్నారు.



శిక్షణకు హాజరైన చేనేత కళాకారులు

కార్మికుడికి గుర్తింపు వస్తుంది



ఎంతో నైపుణ్యం ఉన్న చేనేత కళాకారులు ఎలాంటి గుర్తింపునకు నోచుకోలేదు. కాని ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన పథకం ద్వారా శిక్షణ పొందిన వారికి ప్రత్యేక గుర్తింపు కార్డు ఇవ్వడం వల్ల, ఏ రాష్ట్రానికి వెళ్లినా కళాకారుడిగా గుర్తింపు వస్తుంది. అంతే కాక ముద్ర రుణాలు, ప్రభుత్వ పథకాలను పొందడానికి సులభతరం అవుతుంది.

– భారత వాసుదేవ్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు, పోచంపల్లి

ఆనందంగా ఉంది



నేను పాతికేళ్లుగా మగ్గం నేస్తూ జీవనోపాధి పొందుతున్నాను. పదేళ్లుగా చేనేతలో సాంప్రదాయ డిజైన్లలో పలు మార్పులు తెస్తూ నూతన ఆవిష్కరణలు చేస్తూ డిజైనర్‌గా రాణిస్తున్నాను. కాని గుర్తింపులేదు. కేంద్రప్రభుత్వం ఈ పథకం ద్వారా గుర్తింపుకార్డు ఇస్తున్నందుకు ఆనందంగా, గర్వంగా ఉంది.

– బిట్ల నర్సింహ, డిజైనర్, పోచంపల్లి

కార్మికులకు ఎంతో ఉపయోగం



నైపుణ్యం కలిగిన చేనేత కార్మికులు, కళాకారులకు ఎంతో ఉపయోగకరం. మొదటి దశలో చేనేత సహకార సంఘం, ఇటు షార్ప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా పోచంపల్లిలో 1000 మందికి శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ పూర్తికాగానే సర్టిఫికెట్స్‌తో పాటు ఆధార్‌తో అనుసంధానం చేసిన గుర్తింపు కార్డు ఇస్తాం. కళాకారుడిగా ఎంతో గుర్తింపునిస్తుంది.

– బి. దయానంద్, ఇన్‌స్ట్రక్టర్

ముమ్మరంగా వరినాట్లు

కేతేపల్లి(నకిరేకల్) : మూసీ ఆయకట్టులో రబీ వరినాట్ల సందడి నెలకొంది. గత డిసెంబర్ 18 తేదీన మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వలకు అధికారులు నీటిని విడుదల చేశారు. మొదటి విడత నీటి విడుదల గడువు మరో పది రోజుల్లో ముగుస్తుండడంతో వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. రైతులు, నాట్లువేసే కూలీలతో ఆయకట్టు సందడిగా మారింది.

వరినాటు వేస్తున్న కూలీలు





ఎరువులు చల్లుతున్న రైతు



ట్రాక్టర్‌తో దమ్ము చేస్తూ..

వరినారు లుంగలు కడుతున్న కూలీలు





హుజూర్‌నగర్ : మఠంపల్లి మండలం మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో అసంపూర్తిగా ఉన్న ముఖ మండప నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేయాలి.

ఫొటో పంపినవారు : దాసరి వెంకటరమణ, మట్టపల్లి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9603158840

మార్కెట్ పునఃప్రారంభమయ్యేనా..!

'అన్నీఉన్నా.. అల్లుడినోట్లో శని' చందంగా మారింది సాగర్ ఆయకట్టు టేలాండ్ రైతులు పరిస్థితి. చెంతనే వ్యవసాయ మార్కెట్ ఉన్నా.. ధాన్యం విక్రయాలను సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి. మండల కేంద్రంలో లక్షలాది రూపాయలతో నిర్మించిన మార్కెట్ యార్డు పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో పదేళ్లుగా పడావు పడి ఉంది. దీంతో రైతులు పండించిన ధాన్యం దళారుల పాలవుతోంది.



- నిరుపయోగంగా మఠంపల్లి వ్యవసాయ సబ్‌మార్కెట్ యార్డు
- పదేళ్లుగా కొనుగోళ్లు బంద్..
- రబీ సీజన్‌లో ప్రారంభించాలని రైతుల డిమాండ్

మఠంపల్లి :

మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో 20 ఏళ్ల క్రితం ప్రభుత్వం సబ్ మార్కెట్ యార్డును నిర్మించి వినియోగంలోకి తెచ్చింది. అప్పట్లో ధాన్యంతోపాటు వాణిజ్య పంటను సైతం వ్యాపారులు కొనుగోలు చేసేది. అయితే గత పదేళ్ల క్రితం నుంచి ఈ మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయి. అప్పటి నుంచి మార్కెట్ ప్రధాన గేటుకు తాళం వేసి ఉంటోంది.

దళారులదే హవా..

మార్కెట్ యార్డు అందుబాటులో ఉన్నప్పటికీ అమ్మకాలు, కొనుగోళ్లు లేక వరిధాన్యం, పత్తి, మిర్చిపంటలతో పాటు కందులు, పెసలు, జొన్నలు, వేరుశనగ పంటలను సుదూర ప్రాంతాలకు వెళ్లి అమ్ము కోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లలేని చిన్న,సన్నకారు రైతులు స్థానికంగా ఉండే దళారులకు అడ్డికిపావుశేరు చొప్పున అమ్ముకోవాల్సి వస్తుంది. కొంతమంది వ్యాపారులు గ్రామాల్లో దళారులను ఏర్పాటు చేసుకోని అతి తక్కువ ధరలకు కొనుగోళ్లు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సబ్ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని కోరుతున్నారు.

వినియోగంలోకి తేవాలి



మఠంపల్లిలో వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డు ఉన్నా అధికారులు కొనుగోళ్లు చేయడం లేదు. దీనిని పునఃప్రారంభించాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ రబీ సీజన్ నాటికి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలి. **-ముడెం ప్రతాప్‌రెడ్డి, ఉప సర్పంచ్, బక్కమంతులగూడెం**

ధాన్యం రావడం లేదు..

మఠంపల్లి సబ్ మార్కెట్ యార్డు మూతబడింది వాస్తవమే. గతంలో రైతులు అన్ని రకాల ధాన్యాన్ని విక్రయించేది. ఆ తర్వాత మార్కెట్‌కు ఆశించిన స్థాయిలో ధాన్యం రాకపోవడంతో వ్యాపారులు, ట్రేడర్స్ కొనుగోళ్లు చేయడానికి ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికైన రైతులు, వ్యాపారులు ముందుకు వస్తే పునఃప్రారంభించడానికి సిద్ధమే.

-ఏ.రాజు, మార్కెట్ కార్యదర్శి, హుజూర్‌నగర్

న్యూస్ బాక్స్

ఫొటో, వీడియోగ్రాఫర్లకు ఐడీ కార్డుల పంపిణీ



ఐడీకార్డులు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

హుజూర్‌నగర్ : పట్టణంలోని టౌన్‌హాల్‌లో మంగళవారం మండల స్థాయి ఫొటో వీడియో గ్రాఫర్లకు నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఫొటో గ్రాఫర్లను ఆదుకోవాలని కోరారు. అనంతరం చైర్మన్‌ను శాలువా, పూల మాలతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు శీలం నాగరాజు, మహేష్, జాన్‌సైదా, శ్రీను, కృష్ణ, రాము, అనిల్, హరి, స్వామి, భాను, భాస్కర్, మురళి, వినయ్ తదితరులున్నారు.

పార్వతీ రామలింగేశ్వర స్వామికి భస్మాభిషేకం

హుజూర్‌నగర్ : పట్టణంలోని పార్వతీ సహిత భీమలింగేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని భస్మాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రవిశర్మ, సాయిభరత్‌శర్మ, నాగేశ్వర రావుకళావతి, నర్సింహారావుపద్మావతి, కొండారెడ్డి, డి.నాగేశ్వరరావు, కె.కోటేశ్వరరావు, ఎ.నర్సింహారావు, ఎన్.సోమరాజు, సీహెచ్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



పంపిణీ చేస్తున్న దాత హేమలత

గరిడేపల్లి : మండలంలోని అబ్బిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం గ్రామానికి చెందిన పందిరి హేమలత విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. గురుకుల పరీక్షా ఫలితాల్లో మ్యాథమ్యాటిక్స్‌లో ఉద్యోగం సాధించినందుకు విద్యార్థులకు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీఎస్‌టీ సేవలు అందుబాటులోకి తేవడం అభినందనీయం



సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలో రిజిస్ట్రేషన్ల నమోదు, ఆన్‌లైన్ డేటా తదితర సేవలు ప్రజలకు అందించేందుకు పట్టణంలో జీఎస్‌టీ సేవలు అందుబాటులోకి తేవడం అభినందనీయమని ఎమ్మెల్యే ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి ఆయన స్థానిక ప్రధాన రహదారి పక్కన రామోజీ జీఎస్‌టీ సువిధా సెంటర్‌ను ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల అమర్‌నాథరెడ్డి, నవీన్‌నాయక్, సైదులు, వెంకటేశ్వర్లు, మోహన్, యల్లారెడ్డి, భాస్కర్, ఉన్నారు.

కనకదుర్గ ఆలయంలో అన్నదానం



అన్నదానం ప్రారంభిస్తున్న చైర్మన్, సీఐలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని కనకదుర్గ దేవాలయంలో మంగళవారం అమ్మ వారికి కుంకుమ పూజలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానాన్ని నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, సీఐ వరాల నర్సింహారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారిని కూరగాయలతో అలంకరించి శాఖాంబరిగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ మాజీ చైర్మన్ జక్కుల వెంకయ్య, మాజీ సర్పంచ్ కోటా సూర్యప్రకాశరావు, చిట్యాల అమర్‌నాథరెడ్డి, కిరణ్ కుమార్, హరిప్రసాద్, కొండయ్య, రవినాయక్, శ్రీను, సత్యనారాయణ, రాము, నర్సింహారావు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

నిధులు విడుదల చేయాలి



చింతలపాలెం : సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు అన్ని గ్రామపంచాయతీలకు నిధులను విడుదల చేయాలి. గ్రామ పంచాయతీకి రూ.15 లక్షలు, తండాలకు రూ.10 లక్షలను వెంటనే విడుదల చేయాలి. ఈనిధులతో గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేయవచ్చు. ఆ దిశగా అధికారులు కూడా ఆలోచించి నిధుల విడుదలకు సహకరించాలి.

-గోనె లక్ష్మీఅంకయ్య, సర్పంచ్

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



సాయిబాబా : 2 కంట్రీస్
సెల్: 9848698465
శ్రీనివాస : ఎంసీఏ ..
మిడిల్ క్లాస్ అబ్బాయి
సెల్: 08683-241083

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



మఠంపల్లి : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు



గరిడేపల్లి : ఎస్‌టీయూ ఆధ్వర్యంలో..

మఠంపల్లి /గరిడేపల్లి : నియోజకవర్గంలోని పలు మండలాల్లో వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఆయా సంఘాల డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. మఠంపల్లి ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు యతిపతిరావు, ఎంపీడీఓ పి.కృష్ణమూర్తిలు ఆవిష్కరించారు.గరిడేపల్లిలో ఎస్‌టీయూ క్యాలెండర్, డైరీలను ఎంఈఓ ఎల్.వెంకన్ననాయక్, వెలిదండ ప్రధానోపాధ్యాయుడు బి.బాలువోలు, ఎస్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు కొండా రామాంజనేయులు ఆవిష్కరించారు.మఠంపల్లి ఎంఆర్‌సీ కార్యాలయంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాంబాబు, జితేందర్‌రెడ్డిలు డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. గరిడేపల్లిలో పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్లను ఎంఈఓ వెంకన్న తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల మండల అధ్యక్ష, కార్యదర్శులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

జూనియర్ ఎన్‌టీఆర్ క్యాలెండర్ ఆవిష్కరణ

హుజూర్‌నగర్ : పట్టణంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మంగళవారం జూ.ఎన్‌టీఆర్ అభిమానులు నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, శ్రీను, రాంగోపి, శివ, తారక్, వెంకీ, వేణుగోపాల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ పారిశుద్ధ్యానికి సహకరించాలి

హుజూర్‌నగర్ : పట్టణంలో సంపూర్ణ పారిశుద్ధ్యానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ కోరారు. మంగళవారం పట్టణంలోని 1వ వార్డులో స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమంలోభాగంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్‌యాదవ్, సూర్యనారాయణ, నాగేశ్వరరావు, కమిషనర్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకి టీమాస్

మేళ్లచెరువు : ప్రజా సమస్యపై టీమాస్ సర్వేలు, సదస్సులు నిర్వహించనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు తెలిపారు. ఆయన మంగళవారం ఆ పార్టీ మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. టీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో వెంకన్న, యల్లయ్య, వీరబాబు, వెంకటరెడ్డి, ఆది, అశోక్, రాజు, సలీమ్, వెంకటేశ్వర్లు, సామేలు, కృష్ణ, నాగుల్‌మీరా, వెంకటేశ్వర్లు, ప్రకాశ్ పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధినివారణకు టీకాలు

నేరేడుచర్ల : నేరేడుచర్లలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి రవినాయక్ ఆధ్వర్యంలో 418 గేదెలకు, 20 ఆవులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 2 నుంచి 16 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మురళి, పద్మ, గోపాలమిత్రలు, రైతులు, భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

చింతలపాలెం : దొండపాడు సీతాపురంకాలనీలోని శ్రీవిష్ణు విద్యానికేతన్‌కు చెందిన బాస్కెట్ బాల్ క్రీడాకారులకు క్రీడా దుస్తులను ఎస్‌ఐ పరమేష్ సోమవారం రాత్రి అందజేశారు. ఈ క్రీడాకారులు ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో జిల్లా బాలికల జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని కోచ్ ఇషాక్ తెలిపారు. పరిశ్రమ అధికారులు వీరయ్య, వీర్రాజు, వినయ్ భాస్కర్, క్రీడాకారిణిలు మహిత, మంజూష, శిరీష, ఆయేషా, జ్యోత్స్న, మానస, కౌముది, అస్మ హాసన్ పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో నీరు విడుదల చేయాలి

మఠంపల్లి : మండలంలోని ఆయకట్టు చివరి భూములలో రబీలో వరిసాగు చేపట్టినందున ప్రభుత్వం, ఎన్‌ఎస్‌పీ అధికారులు దృష్టి సారించి సాగర్ నీరును పూర్తిస్థాయిలో విడుదల చేయాలని మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు వల్లపుదాసు దుర్గయ్యగౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడారు. మట్టపల్లి, గుండ్లపల్లి మేజర్ల ద్వారా డిజైన్ డిశ్చార్జ్ ప్రకారం సాగర్ నీరు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో బొమ్మకంటి మట్టయ్య, నాగరాజు, లింగయ్యగౌడ్, నాగునాయక్, పున్నానాయక్, గోవర్ధన్ తదితరులున్నారు.

'రైతుల భూములపై ప్రభుత్వ పెత్తనం'



గరిడేపల్లిలో మాట్లాడుతున్న షేక్ యాకుబ్

గరిడేపల్లి : ప్రభుత్వం రైతుల భూములపై పెత్తనం కోసమే ఎకరాకు రూ.4వేలు ఆశ చూపుతుందని సీపీఎం మండల కార్యదర్శి షేక్.యాకుబ్ ఆరోపించారు. మంగళవారం ఆయన గరిడేపల్లిలో ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో రైతుల భూమి అమ్మినా, కొన్నా రైతు కమిటీలకు తెలపాలనడం సబబు కాదన్నారు. రాష్ట్రంలో మళ్లీ దొరల పెత్తనం తీసుకురావడం కోసమే కేసీఆర్ ప్రభుత్వం రైతులకు రూ.4వేల ఆశ చూపిస్తుందన్నారు. కార్యక్రమంలో బోళ్ల అర్జున్, మోత్కూర్ వెంకటేశ్వర్లు, బత్తిని రాములు, తుమ్మల సైదయ్య, జుట్టుకొండ వెంకటేశ్వర్లు, రాతిక్రింది వెంకటేశ్వర్లు, రాచమల్ల రామస్వామి, నందిపాటి మట్టయ్య, కందూరు పిచ్చయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం

నేరేడుచర్ల : రానున్న కాలంలో సమస్యల పరిష్కారానికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. మంగళవారం ఆయన నేరేడుచర్లలో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని ఆయన కోరారు. సమావేశంలో నాయకులు వాస సంపత్, కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను, వరలక్ష్మి, మర్రి నాగేశ్వరరావు, కట్ట మధు, మచ్చ సోమయ్య, చలసాని అప్పారావు, ఎస్‌కె. హాఫీజ్, ఉప్పెల్లి వెంకటేశ్వర్లు, మీనయ్య పాల్గొన్నారు.

నూతన సంవత్సర సంబరాలు

నేరేడుచర్ల : నూతన సంవత్సరం సందర్భంగా నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ రమావత్ గీతరాం చందర్ నాయక్ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2018 సంవత్సరంలో మండలాన్ని అభివృద్ధి చేసి జిల్లాలో మొదటి స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.నాగపద్మజ, ఈఓపీఆర్‌డీ జి.జ్యోతిలక్ష్మి, సూపరిడెంటెండ్ కృష్ణమూర్తి, టైపిస్టు ఎన్. పిచ్చయ్య, ఏపీఓ శేఖర్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, ఎన్‌ఆర్‌జీఎస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడి మృతికి సంతాపం

హుజూర్‌నగర్ : నగరపంచాయతీ పరిధిలోని గోవిందాపురంలో సీపీఐ నాయకుడు ధూళిపాళ వాసు మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు యల్లావుల రాములు, పాలకూరి బాబు అన్నారు. మంగళవారం స్థానికంగా వాసు మృతదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ధూళిపాళ ధనుంజయనాయుడు, గుండు వెంకటేశ్వర్లు, ఇందిరాల వెంకటరామ్, యల్లావుల రమేష్, సత్యంరాజు, శ్రీనివాస్, కృష్ణ, వెంకటేశ్వర్లు, స్వామి, రాజయ్య, సీతారాములు, కిష్టమ్మ, జ్యేష్టవేణి ఉన్నారు.

ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

నేరేడుచర్ల : గ్రామంలో ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని సజ్జాపురం సర్పంచ్ గుర్రం ధనమూర్తి అన్నారు. మంగళవారం ఆ గ్రామంలో నిర్వహించిన గ్రామాభివృద్ధి ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమంలో మాట్లాడారు.

Zone Guide

బీజేపీ ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శిగా రాంమూర్తి

నేరేడుచర్ల : భారతీయ జనతా పార్టీ అనుబంధ విభాగం ఓబీసీమోర్చా నేరేడుచర్ల మండల ప్రధాన కార్యదర్శిగా పురుమల్ల రాంమూర్తిని నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తౌడోజు సురేంద్రచారి మంగళవారం తెలిపారు.

4న రంగస్థల కళాకారుల సమావేశం

హుజూర్‌నగర్ : పట్టణంలోని టౌన్‌హాల్‌లో ఈనెల 4న జరిగే రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం నియోజకవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ కోరారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ లో రంగస్థల కళాకారుల అభ్యున్నతికి సీనియర్ నాయకులు చేస్తున్న కృషికి తోడ్పాటునందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ రంగస్థల కళాకారులు దొంతగాని సత్యనారాయణ, ధర్మూరి వెంకటేశ్వర్లు, ధర్మయ్యగౌడ్, జగన్నాథరెడ్డి, సీతారాంరెడ్డి, మంగయ్య, మల్లాచారి, కొట్టుబాబు, గోపనబోయిన వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, మామిడి జోజి, పాల్గొన్నారు.

6 నుంచి క్యారమ్స్ పోటీలు

గరిడేపల్లి : గరిడేపల్లిలో అమ్మసేవా సమితి ప్రారంభం సందర్భంగా ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు గ్రామస్థాయి కార్యమ్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్స్ కొత్తపల్లి రవి, రవీందర్, నాగరాజు, ఆదాం, మోదాల రాజు, భిక్షం, సాయి ప్రసాద్, సందీప్‌లు మంగళవారం తెలిపారు.

ఆలయ చైర్మన్‌గా రంగాచార్యులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్‌గా పట్టణానికి చెందిన ముడుంబై రంగాచార్యులు మంగళవారం స్థానికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. నగరపంచాయతీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని రంగాచార్యులను సత్కరించారు.

ఇంటర్వ్యూ



పేరు : పి.వసంతలక్ష్మి
అంశం : అంగన్‌వాడీ కేంద్రాలు
హోదా : సూపర్‌వైజర్

చింతలపాలెం :

ప్రశ్న : మీ (సూపర్‌వైజర్) పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి?

జవాబు : చింతలపాలెం, గుడిమల్కాపురం, దొండపాడు, వజినేపల్లి, నెమలిపురి గ్రామాలు ఉన్నాయి. వీటి పరిధిలో 20 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిల్లో దొండపాడులో టీచర్ పోస్ట్ ఖాళీగా ఉంది.

ప్రశ్న : పిల్లలకు ఆహారం ఎంత మోతాదులో ఇస్తారు.?

జవాబు : 3 ఏళ్ల నుంచి 5 ఏళ్ల లోపు 303 మంది పిల్లలు ఉన్నారు. 3 ఏళ్లు దాటిన పిల్లలకు 75 గ్రాములు బియ్యం, 15 గ్రాముల పప్పు, 5 గ్రాముల ఆయిల్, ఉదయం ఒక ఉడకబెట్టిన కొడిగుడ్డు, సాయంత్రం 200 గ్రాముల స్నాక్స్ ఆహారంగా ఇస్తాం. 6 నెలల పైబడి 3 ఏళ్ల లోపు పిల్లలకు రోజుకు బాలామతం 100 గ్రాముల చొప్పున అందజేస్తాం. నెలకు 16 కోడిగుడ్లు ఇంటికి ఇస్తాం. బరువు తక్కువ ఉన్న పిల్లలకు ప్రత్యేకంగా ఆహారం అందిస్తాం.

ప్రశ్న : గర్భిణులు, బాలింతలు ఎంత మంది ఉన్నారు?

జవాబు : గర్భిణులు 126 మంది, బాలింతలు 153 మంది ఉన్నారు. గర్భిణులకు 150 గ్రాములు బియ్యం, 30 గ్రాముల పప్పు, 16 గ్రాముల ఆయిల్, 200 మిల్లీలీటర్ల పాలు, ప్రతి రోజు ఒక ఉడకబెట్టిన కొడిగుడ్డు ఆహారంగా ఇస్తాం.

హలో సాక్షి..
కోదాడ 97053 46214,
కోదాడ అర్బన్ 90102 01870,
కోదాడ రూరల్ 9640422134
చిలుకూరు 97053 46211,
నడిగూడెం 97053 46210,
మునగాల 97053 46213,
మోతె 90101 33006
అనంతగిరి 80996 59291





కోదాడ : పట్టణంలో పొట్టులారీలు, ట్రాక్టర్లు రోడ్డుపై ఉదయం పూట వెళుతుండడంతో ఇతర వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. వీటిని నియంత్రించాలి.

ఫొటో పంపినవారు : సయ్యద్ బషీరుద్దీన్, కోదాడ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346214

న్యూస్ బాక్స్

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

కోదాడఅర్బన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతి ఒక్కరూ పోరాడాలని దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం(పీడీఎం) జిల్లా కార్యదర్శి మొగిలిచర్ల అంజయ్య కోరారు. మంగళవారం కోదాడ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన సంస్థ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందిరి నాగిరెడ్డి, పీడీఎం జిల్లా నాయకులు చిలువేరు, జయరాజు, మునలయ్య, సుభాని, కాశయ్య, లచ్చయ్య, నాసర్ పాల్గొన్నారు.

రంగయ్య ఆశయసాధనకు కృషి చేయాలి

కోదాడఅర్బన్ : తెలంగాణ సాయుధ పోరాటంలో నడిగూడెం జమీందారుకు వ్యతిరేకంగా పోరాడిన కుక్కడపు రంగయ్య ఆశయసాధనకు సీపీఎం కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలనిధా పార్టీ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం పట్టణంలోని సుందరయ్యభవన్‌లో జరిగిన రంగయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కుక్కడపు ప్రసాద్, జె.నర్సింహారావు, వెలిదె పద్మావతి, నాయకులు ఎం.ముత్యాలు, రాధాకృష్ణ, కిశోర్, వీరాంజనేయులు, నర్సయ్య, మరియన్న, దాసు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖాజాబాయ్‌కి ఘన నివాళి

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు ఖాజాబాయ్ వర్ధంతిని మంగళవారం కెబి మెమోరియల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు, క్రీడాకారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఖాజాబాయ్ మరణం క్రీడారంగానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎస్‌కె.నయీం, షఫీ, ఖాజాగౌడ్, కెబి మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎస్‌కె.ఖాజా, కోఆప్షన్ సభ్యుడు బాగ్దాద్, పాల్గొన్నారు.

సీఎంను కలిసిన శశిధర్‌రెడ్డి

కోదాడ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి, మార్కెట్ కమిటీ చైర్మన్ కె.శశిధర్‌రెడ్డి మంగళవారం సీఎం కేసీఆర్‌ను ప్రగతి భవన్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



చిలుకూరులో నిర్మాణంలో ఉన్న ట్యాంక్



పోలేనిగూడెంలో నిర్మాణంలో ఉన్న ట్యాంక్



బేతవోలు-పోలేనిగూడెం రోడ్డులో..

వడివడిగా మిషన్ భగీరథ

చిలుకూరు : వచ్చే వేసవినాటికి గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తీరనుంది. బోరింగ్‌ల వద్ద మహిళల సిగపాట్లు.. బిందెలతో వ్యవసాయ పొలాలకు పరుగులు ఇక కనుమరుగు కానున్నాయి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ పనులు మండలంలో శరవేగంగా జరుగుతున్నాయి. మండల వ్యాప్తంగా 13 గ్రామ పంచాయతీల్లో సుమారు రూ.4 కోట్లతో 25 ట్యాంకులు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వీటి ద్వారా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు తాగునీరు సరఫరా చేయనున్నారు. ఇప్పటికే 85 నుంచి 90 శాతం పూర్తి అయ్యాయి. ఫిబ్రవరి నాటికి ట్యాంకులు ప్రారంభం కానున్నాయి. వచ్చే వేసవికి ఇంటింటికీ తాగునీరు అందించాలన్న లక్ష్యంతో ముమ్మరంగా పనులు చేస్తున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

కోదాడఅర్బన్ : న్యాయవాదులు తమ వృత్తిలో నైపుణ్యాన్ని పెంచుకుని రాణించాలని కోదాడ కోర్టు జడ్జి ఎ.శ్రీదేవి కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె కేక్ కట్ చేసి, న్యాయవాది రహీం రూపొందించిన కోర్టు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేసుల పెండెన్సీని తగ్గించాలని, న్యాయవాదులు ప్రశాంతగా జీవించాలని కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొబ్బా కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, ఉపాధ్యక్షుడు యడ్లపల్లి వెంకటేశ్వర్లు, ఏపీజీ గట్ల నర్సింహారావు, న్యాయవాదులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న జడ్జి శ్రీదేవి

పాఠశాలల బలోపేతానికి కృషి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్టీఓ,సంఘ నేతలు

కోదాడ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని ఆర్టీఓ భిక్షానాయక్ కోరారు. మంగళవారం టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆ సంఘ నేతలతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు రామనర్సయ్య, బడుగుల సైదులు, వెంకటేశ్వర్లు, హనుమంతరావు, డి. వెంకటేశ్వర్లు, అజీజ్, విజయ్, కత్తి వెంకటేశ్వర్లు, రామారావు, ఎన్.సుధాకర్, ఆర్. విజయ్, పి. కృష్ణయ్య పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

కోదాడఅర్బన్ : రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయాలని టీమాస్ జిల్లా ఇన్‌చార్జ్, సీపీఎం జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారంపట్టణంలో జరిగిన టీమాస్ మండల కార్యదర్శుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో కుక్కడపు ప్రసాద్, జె.నర్సింహారావు, వెలిదె పద్మావతి, ఎం.ముత్యాలు, రాధాకృష్ణ, కిశోర్, వీరాంజనేయులు, నర్సయ్య, మరియన్న, దాసు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



చిలుకూరు : ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల సమస్యలపై త్వరలో దశల వారిగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం వస్తుంది. అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి.

-చేపూరి కొండలు, చిలుకూరు

పర్యావరణాన్ని పరిరక్షించాలి



చిలుకూరు : గ్రామాల్లో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలి. ప్లాస్టిక్ తయారీని నిషేధించాలి. గ్రామాల్లో ప్లాస్టిక్ సంచులు వాడకాన్ని పూర్తిగా అరికట్టాలి. చెత్త కలెక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

-కొల్లు లక్ష్మీనారాయణరావు,చిలుకూరు

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



శ్రీనివాస : హలో..
రంగా : ఒక్క క్షణం
శకుంతల : సప్తగిరి ఎల్ఎల్బీ
వెంకటేశ్వర : ఎంసీఏ
సాయికృష్ణ : 2 కంట్రీస్
కృష్ణప్రియ : హే పిలగాడ

శ్యామ్‌కు కలెక్టర్ అభినందనలు

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన సర్వోజన సుఖినోభవంతు వ్యవస్థాపక అధ్యక్షుడు దున్నా శ్యామ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తాను సేకరించిన సమాచారాన్ని పుస్తకం ద్వారా అందరికి తెలియచేస్తున్నారు. ఈ సం దర్భంగా మంగళవారం కలెక్టర్ సురేంద్రమోహన్ తన కార్యాలయంలో శ్యామ్‌నుఅభినందించారు. ఆయన ప్రచురించిన సమాచార పుస్తకాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బి.సుబ్బారావు, గణాంకాధికారి ఎల్.కిషన్, ఉపగణాంకాధికారి శంభులింగేశ్వరరావు ఉన్నారు.



సమాచార పుస్తకాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సురేంద్రమోహన్

క్యాలెండర్ల ఆవిష్కరణ



నడిగూడెం : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ సలీం షరీఫ్



చిలుకూరు : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

నడిగూడెం : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం పీఆర్టీయూ క్యాలెండర్, డైరీలను మండల విద్యాధికారి ఎండి.సలీం షరీఫ్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాలు విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎండి.ఖలీల్ అహ్మద్, నాయకులు పిన్ని మధు, బత్తిని శ్రీనివాసరావు, ఎన్‌జి.శివకుమారి, కాంపెల్లి గోపిరెడ్డి, ధనమూర్తి, బి.నాగేశ్వరరావు, పురుషోత్తమ్‌రెడ్డి, రామానాయక్, శ్రీధర్‌రెడ్డి, హుస్సేన్ పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో టీఎస్‌టీయూఎఫ్ క్యాలెండర్, డైరీలను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.ధనమూర్తి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఆర్.నిర్మల, మండల బాధ్యులు ఆర్.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వీఎల్ఎన్ చారి, 'వెంకటరెడ్డి, థామస్, కిరణ్మయి, వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్..

చిలుకూరు : ఎస్టీయూ నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను ఆ సంఘం ఉపాధ్యాయులు మంగళవారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, జెడ్పీటీసీ భట్టు శివాజీనాయక్, సంఘం మండల అధ్యక్షుడు కొండా వెంకయ్య, ప్రధాన కార్యదర్శి కంచుగంటి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఆదినారాయణ పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

మునగాల : తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 6,7 తేదీల్లో నాగార్జునసాగర్‌లో జరిగే రాజకీయ శిక్షణ తరగతులలో అధిక సంఖ్యలో ఎమ్మార్పీయస్ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని టీఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి పల్లేటి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మునగాలలో శిక్షణ తరగతులకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను అవిష్కరించారు. కార్యక్రమంలో మండల నాయకులు మిట్టగణుపుల సుందరం, ఆర్.నాగయ్య, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.శ్రీను, ఎస్.వాణి పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

ప్రత్యేక నిధులు కేటాయించాలని వినతి

కోదాడరూరల్ : సీఎం కేసీఆర్ జిల్లాలోని గ్రామాల, తండాల అభివృద్ధికి ఇస్తానన్న ప్రత్యేక అభివృద్ధి నిధులను గ్రామ పంచాయతీలకే కేటాయించాలని కోరుతూ మంగళవారం కోదాడ, అనంతగిరి మండల సర్పంచులు కలెక్టర్‌కు సురేంద్రమోహాన్‌కు వినతిపత్రం అంజేశారు. నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకు వర్తింప చేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతీయని, పనుల్లో పారదర్శకత ఉంటుందని వారు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అందకు ముందు స్థానిక ఎంపీడీఓ ప్రేమ్‌కరుణ్‌రెడ్డికి కూడ వినతిపత్రం అంజేశారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సంపెట రవిగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పి.శ్రీనివాసరావు, సీహెచ్ సుందర్‌రావు, బి.పుల్లారెడి, వేదంతరావు, కోటయ్యా, పద్మ, వెంకట్రావమ్మ, భవాని, పుష్పమ్మ, సరోజిని, సైదీ, మరియమ్మ, త్రివేణి, పంతులునాయక్‌ఉన్నారు.

పుట్టినరోజు ఖర్చుల వితరణ



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కోదాడరూరల్ : కోదాడ పట్టణానికి చెందిన చెరుపల్లి సాయిసూర్య తాను తల్లిదండ్రులు ప్యాకెట్‌మనీగా ఇచ్చిన డబ్బును దాచుకుని వాటిని పుట్టిన రోజు సందర్భంగా రామలక్ష్మీపురం పాఠశాలకు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ బెల్లంకొండ బ్రహ్మం మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సేవాగుణం కలిగి దాచుకున్న రూ.5వేలను విద్యాభివృద్ధికి ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం సాయిసూర్యను ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం హనుమంతరావు, వెంకటేశ్వర్లు, సైదులు, స్వరాజ్యం, పార్వతమ్మ, అంజిరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

- **దారి ఆక్రమించారని ఫిర్యాదు**

కోదాడరూరల్ : మండల పరిధిలోని రెడ్లకుంటలోని ముస్లింల శ్మశానవాటికకు వెళ్లే దారిని ఓ వ్యక్తి ఆక్రమించారని మంగళవారం డీటీ షరీఫ్‌కు ముస్లిం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సర్వేనంబర్ 81లో ఏళ్లతరబడిగా వస్తున్న కబరస్థాన్ దారిని ఆక్రమించి కంచె వేసి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌కె.ఇమాంసాహెబ్, బుజ్జి, సైదా, ఎస్‌కె.మాదార్‌సాహెబ్, సైదీ, ఎండి మీరా, ఎస్‌కె.జబ్బార్, చిన్నిసాహెబ్, ఖాజాబీ పాల్గొన్నారు.

- **కేసు నమోదు**

కోదాడఅర్బన్ : పట్టణంలోని కట్టకొమ్ముగూడెం రోడ్‌లో సోమవారం శైలజ అనే వివాహిత ఉరివేసుకుని మృతి చెందిన సంఘటనలో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. శైలజపై ఆమె భర్త శారీరకంగా, మానసికంగా వేధింపులకు పాల్పడడంతో ఆత్మహత్య చేసుకున్నదని ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రజితారెడ్డి తెలిపారు.

- **పల్స్ పోలియోపై శిక్షణ**

అనంతగిరి : మండలంలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ డే సందర్భంగా కార్యకర్తలకు మంగళవరం పల్స్ పోలియోపై శిక్షణనిచ్చారు. సూపర్ వైజర్ ఉపేందర్ మాట్లాడాతూ ఈ నెల 28న జరగబోయే పల్స్ పోలియోలో 0–5 సంవత్సరాల పిల్లలకు చుక్కలు వేయించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ వెంకమ్మ, సూపర్‌వైజర్ రేణుక, కృష్ణమూర్తి, శైలజ, మహేష్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

- **పేదలకు దుస్తుల పంపిణీ**

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన ఆర్.నాగయ్య మంగళవారం బేతెస్త చర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత నాగయ్యను చర్చి పెద్దలు, అభినందించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ డి.యోహాను, కరుణాకర్ పాల్గొన్నారు.

- **కల్వర్టును నిర్మించాలంటూ నిరసన**

నడిగూడెం : పాత చాకిరాల వద్ద కల్వర్టును నిర్మించాలంటూ మంగళవారం అదే గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త బండాను నాగేంద్రబాబు కల్వర్టు వద్ద నిరసన చేపట్టారు.

News Box

- **గాలికుంటు వ్యాధుల నివారణకు టీకాలు**

కోదాడరూరల్ : గాలికుంటు వ్యాధులపై పాడిరైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి నాగేంద్రబాబు సూచించారు. మంగళవారం రెడ్లకుటం, బండపాలెం గ్రామాల్లో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసి మాట్లాడారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రైతులు ఉన్నారు.

- **'24గంటల విద్యుత్ వద్దు'**

మోతె : ప్రభుత్వం వ్యవసాయానికి ఇస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్‌ను నిలుపుదల చేయాలని మంగళవారం మండల రైతులు ప్రభుత్వాన్ని, విద్యుత్ అధికారులను కోరారు. 24గంటల విద్యుత్ వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి బావుల్లో నీరు ఇంకి బోర్లు మూత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు సాగర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, వెంకన్న, గురువయ్య, మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.

- **సావిత్రీబాయిపూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి**

మునగాల : సావిత్రీబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు చింతా జాన్ విల్సన్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం మునగాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ మండల అధ్యక్షుడు ఎల్.శ్రీనివాస్ మాదిగ, జిల్లా నాయకులు కొత్తపల్లి అంజయ్య మాదిగ, పి.నాగరాజు, వీరయ్య, మచ్చా జానయ్య, కె.పాపయ్య, ఎల్.అర్జున్ ఎల్.నాగరాజు, ఎం.రమేష్ పాల్గొన్నారు.

- **హామీలను నెరవేర్చాలి**

నడిగూడెం : సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్.నూరొద్దీన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాణాల నాగరాజు, నాయకులు బడేటి చంద్రయ్య, బొల్లం మల్లయ్య, దేవరంగుల వీరన్న, వేల్పుల కిరణ్ పాల్గొన్నారు.

- **ఆయుత ధర్మదీక్షను జయప్రదం చేయాలి**

మునగాల : ఈనెల 7న మహబూబ్‌నగర్ జిల్లా గజ్వేల్‌లో నిర్వహించే ఆయుధ ధర్మదీక్షను విజయవంతం చేయాలని పలువురు ఉపాధ్యాయులు కోరారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో వాల్‌పోస్టర్‌ను ఎంఈఓ వసుకుల రామారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి వై.వెంకటేశ్వర్లు పలువురు ప్రధానోపాధ్యాయులు సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

- **ఘనంగా నూతన సంవత్సర వేడుకలు**

చిలుకూరు : చిలుకూరు మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, ఎంపీడీఓ వివి.అప్పారావు, తహసీల్దార్ కొల్లు దామోదర్‌రావు, ఈవోఆర్డీ ఇసాక్‌హుస్సేన్, సూపరింటెండెంట్ రామానాథం,సిబ్బంది పాల్గొన్నారు.

- **అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం**

చిలుకూరు : చిలుకూరు అంగన్‌వాడీ–5 సెంటర్‌లో మంగళవారం పాఠశాలకు చెందిన నాగిరెడ్డి నిఖేష్‌కు అక్షరాభ్యాసం నిర్వహించారు. చిన్నారులకు టీచర్ కస్తూరి జయలక్ష్మి అక్షరాలు దిద్దించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

- **ముగిసిన గ్రామజ్యోతి కమిటీల శిక్షణ**

మునగాల : మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో గత నెల 11నుంచి మంగళవారం వరకు నిర్వహించిన గ్రామజ్యోతి కమిటీ సభ్యుల శిక్షణ కార్యక్రమం ముగిశాయి. మంగళవారం జగన్నాథపురంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీఓటీలు ఆలేటి లక్ష్మీనారాయణ, గిద్దె మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ, సర్పంచ్ షేక్ ఖాజాబీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

హలో సాక్షి..

తిరుమలగిరి 9010009974, తుంగతుర్తి 9705346259, నూతనకల్ 9705346256, నాగారం 9948303832, అర్వపల్లి 9705346251, మద్దిరాల 9550434781

సాక్షి సూర్యాపేట

మన తుంగతుర్తి

బుధవారం । జనవరి । 3 । 2018





తిరుమలగిరి : అనంతారం మోడల్ స్కూల్‌లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణగా కంచె లేకపోవడంతో ప్రమాదం చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. విద్యుత్ అధికారులు స్పందించి కంచె ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010009974

ముమ్మరంగా పనులు

- జాజిరెడ్డిగూడెంలో రూ. 90లక్షలతో కల్యాణ మండపం నిర్మాణం
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు దివంగత విద్యాసాగర్‌రావు కోరిక మేరకు ఏర్పాటు

అర్వపల్లి : రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల లశాఖ సలహాదారుడైన దివంగత రాంరాజు విద్యాసాగర్‌రావు కోరిక మేరకు ఆయన స్వగ్రామమైన జాజిరెడ్డి గూడెంలో నిర్మిస్తున్న లక్ష్మీరాఘవ కల్యాణ మండపం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. హైదరాబాద్‌కు చెందిన మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ వారు విద్యాసాగర్‌రావు కోరిక మేరకు గ్రామంలో పేదల కోసం పెళ్లిళ్లు, ఇతర ఫంక్షన్లు ఉచితంగా చేసుకోవడానికి కల్యాణ మండపాన్ని నిర్మిస్తున్నారు. అయితే విద్యాసాగర్ రావు బ్రతికి ఉన్నప్పుడే 2016 నవంబర్ 27న ఆయన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం లక్ష్మీ రాఘవ కల్యాణ మండపానికి రాష్ట్ర మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌లు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ఈ భవనం నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.

రెండంతస్తులలో మండపం..

దివంగత విద్యాసాగర్‌రావు ఇంటి స్థలంలోనే ఈ కల్యాణ మండపాన్ని రూ. 90లక్షల వ్యయంతో రెండతస్తుల్లో నిర్మిస్తున్నారు. పైన మండపం, కింది భాగంలో భోజనశాలలను కట్టిస్తున్నారు. గ్రామస్తులు పెళ్లిలు, ఇతర ఫంక్షన్‌లను ఈ కల్యాణ మండపంలో ఉంచితంగా చేసు కోవచ్చు. వచ్చే ఏడాది విద్యాసాగర్‌రావు జయంతి నాటికి భవనం పనులు పూర్తి చేసేలా పనులు జరిపిస్తున్నారు.



నిర్మాణంలో ఉన్న కల్యాణ మండపం



నిర్మాణానికి వేసిన శిలాఫలకం

పేదల కోసమే కల్యాణ మండపం



దివంగత రాంరాజు విద్యాసాగర్ రావు నిరంతరం పేదల కోసం తపించేవారు. పేదల కోసమే తన ఇంటిని దానం చేశారు. అందులోనే రూ. 90లక్షలతో కల్యాణ మండపాన్ని కట్టిస్తున్నారు. ఈ మండపంలో ఉచితంగా ఫంక్షన్లు చేసుకోవచ్చు.

– పున్న ప్రమీల, సర్పంచ్, జాజిరెడ్డిగూడెం

న్యూస్ బాక్స్

రూ.రెండువేల పింఛన్ ఇవ్వాలి

మద్దిరాల : డప్పు కొట్టే, చెప్పుకుట్టే దళితకార్మికులకు రెండువేల పింఛన్ ఇవ్వాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దంతాల వెంకటయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో జిల్లా మహిళా ప్రతినిధి అధికారి పాల్వాయి సుజాత, మాతంగి రవీందర్, కోట హనుమాన్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు పల్స్‌పోలియోపై అవగాహన

నూతనకల్ : ఈ నెల 28, ఫిబ్రవరి 8న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీహెచ్‌ఓ శరణ్‌నాయక్ కోరారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. 0–5సంవత్సరాలలోపు పిల్లలందరికీ విధిగా పల్స్‌పోలియో చుక్కలు వేసి అంగవైకల్య నివారణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

హరితహారాన్ని జయప్రదం చేయాలి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

అర్వపల్లి : తెలంగాణకు హరితహారం నాలుగో విడత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ దావుల మనీషా, ఎంపీడీఓ బి. శిరీషలు కోరారు. తెలంగాణకు హరితహారం నాలుగో విడత కార్యక్రమంలో భాగంగా స్థానిక వననర్సరీలో టేకు మొక్కలు పెంచే కార్యక్రమాన్ని మంగళవారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్, ఏపీఓ గుండు వెంకన్న, క్లస్టర్ ఇంజనీర్ వెంకన్న, టీఏలు శేఖర్‌రావు, వీరభద్రాచారి, వనసేవకుడు నోముల పుల్లయ్య, నాయకులు దావుల లింగయ్య, బైరబోయిన రామలింగయ్య, ఎఫ్ఏ ఎం. మల్లయ్య, శ్రీను, నోముల పుష్ప పాల్గొన్నారు.

విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్‌పై శిక్షణ



తిరుమలగిరి : శిక్షణ పొందుతున్న విద్యార్థులు



నాగారం : జెడ్పీహెచ్ఎస్‌లో..

తిరుమలగిరి : రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ పథకం కింద మండలంలోని 8 ఉన్నత పాఠశాలల్లో బాలికలకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇస్తున్నట్లు మండల విద్యాధికారి ఐ.శాంతయ్య తెలిపారు. మంగళవారం అనంతారం మోడల్ స్కూల్‌లో విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు జీవన నైపుణ్యాలను పెంపొందించడంలో భాగంగా ఆత్మ రక్షణ కోచింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ మూడు నెలలు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జానయ్య, శిక్షకులు రాము గౌడ్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగారం : బాలికల ఆత్మరక్షణకు మార్షల్‌ఆర్ట్స్ ఎంతో దోహదపడతాయని ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నాగారం జెడ్పీహెచ్ఎస్‌లో మార్షల్‌ఆర్ట్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు మార్షల్ ఆర్ట్స్‌ను ఉపయోగించుకొని మనోధైర్యంతో ముందుకెళ్లాలన్నారు. విద్యార్థినులకు మూడు నెలల పాటు కరాటేపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్షల్ శిక్షకులు రాము గౌడ్, యాకయ్య, ఉపాధ్యాయులు యాదమ్మ, రహేనాబేగం, విద్యాభవాని, పుష్పలత, రాధాకుమారి, విద్యార్థినులు పాల్గొన్నారు.

గాలికుంటు టీకాలు విధిగా వేయించాలి

నూతనకల్ : పశువులు, గేదెలకు గాలికుంటు వ్యాధి రాకుండా విధిగా టీకాలను వేయించాలని మండల పశు వైద్యాధికారి అనిల్‌కుమార్‌గౌడ్ రైతులను కోరారు. మంగళవారం మండల పరిధిలోని గుండ్లసింగారం గ్రామంలో నిర్వహించిన గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గాలికుంటు వ్యాధి నుంచి కాపాడడం కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వ్యాక్సిన్‌ను రైతులందరూ సద్వినియోగం చేసుకొని రోగం బారిన పడకుండా కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది లక్ష్మమ్మ, లింగానాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి సునీల్‌కుమార్

లోకల్ వాయిస్

మరమ్మతులు చేయించాలి



నాగారం : మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న హైమాస్ట్ లైట్లకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలి. లైట్లు వెలగకపోవడంతో రాత్రివేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి హైమాస్ట్ లైట్లకు మరమ్మతులు చేయించాలి.

– కత్తుల వెంకన్న, నాగారం

బోర్డులు ఏర్పాటు చేయాలి



నాగారం : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు బోర్డులు ఏర్పాటు చేయాలి. కొత్తగా ఏర్పడిన మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు బోర్డులు ఎక్కడా ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటుచేసి సమాచారం తెలుసుకునేలా వివరాలు ప్రదర్శించాలి.

– గుంటకండ్ల ముకుందారెడ్డి, నాగారం

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



మల్లీశ్వరి : మిడిల్ క్లాస్ అబ్బాయి
వెంకటేశ్వర : హలో

హామీల అమలులో విఫలం

సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని, ప్రజా సమస్యలు పక్కనపెట్టి వచ్చే ఎన్నికల్లో ఎలా గెలవాలనే తపనతో ఉందని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముల్కలపల్లి రాములు విమర్శించారు. తిరుమలగిరిలో మంగళవారం సీపీఎం పార్టీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి మూడున్నర సంవత్సరాలైనా ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపించారు. 24 గంటల విద్యుత్ ఏ రైతు కూడా ఇవ్వమని అడగలేదని విమర్శించారు. నాణ్యమైన విద్యుత్ 12 గంటలు ఇస్తే సరి పోతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను పరోక్ష పద్ధతిలో పెట్టాలనుకోవడం, ఎన్నికల్లో గెలిచిన వార్డు సభ్యులచే క్యాంపు రాజకీయాలు చేయడమేనని విమర్శించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కడెం లింగయ్య, ఉప్పలయ్య, సత్యనారాయణరెడ్డి, కడారి లింగయ్య, ఎం.లక్ష్మి, గణేష్, వనం సోమయ్య, భీంరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలోనే నిర్వహించాలి

అర్వపల్లి : గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రభుత్వం ప్రత్యక్ష పద్ధతిలోనే నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముల్కలపల్లి రాములు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్‌లను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకోవాలని రాజ్యాంగంలో ఉండగా ప్రభుత్వం తన ఉనికిని కాపాడుకోవడం కోసం పరోక్ష పద్ధతిని ప్రోత్సహిస్తుందన్నారు. వార్డు సభ్యుల ద్వారా సర్పంచ్‌లను ఎన్నుకునే విధానంతో క్యాంప్ రాజకీయలకు తెరతీయడం జరుగుతుందని చెప్పారు. ప్రత్యక్షంగా ఎన్నికలు జరిగితే టీఆర్‌ఎస్ గెలిచే సత్తాలేక ఈ పరోక్ష పద్ధతికి కుట్ర పన్నుతుందన్నారు. సమావేశంలో జిల్లా నాయకుడు కొలిశెట్టి యాదగిరావు, మండల కార్యదర్శి ఎల్లెంల అవిలయ్య, మచ్చ నర్సయ్య, వజ్జె ఆదమ్మ, వెంకన్న, కొప్పోజు సరోజ, శిగ వెంకన్న, వజ్జె వినయ్, శ్రీనివాస్, అబ్బులు, శిగ వెంకన్న, బి. కిష్టయ్య పాల్గొన్నారు.



అర్వపల్లి : మాట్లాడుతున్న ముల్కలపల్లి రాములు

వ్యవసాయానికి 24 గంటల కరెంటు నిలిపి వేయాలి

అర్వపల్లి : సాగుకు నిరంతర కరెంటు సరఫరాతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, ప్రభుత్వం వెంటనే 24 గంటల విద్యుత్‌ను నిలిపి వేయాలని పీఏసీఎస్ డైరెక్టర్, రైతు సంఘం నాయకుడు వజ్జ వినయ్ యాదవ్ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులతో చెరువులు , కుంటల్లో నీళ్లు ఇప్పటికే అడుగంటాయన్నారు. ఎస్సారెస్పీ రెండోదశకు గోదావరి జలాలు విదుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని కోరారు.

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 24గంటల విద్యుత్‌ను వెంటనే రద్దు చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు పుసులు శేఖర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ రంగానికి క్రమం తప్పకుండా 12గంటల విద్యుత్ సరఫరా చేస్తే సరిపోతుందని అన్నారు. 24గంటల విద్యుత్‌తో భూగర్భ జాలలు అడుగంటిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు పొదిల నరేష్, సోమయ్య, కరీంసాబ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి



కుర్చీలు బహూకరిస్తున్న గ్రామస్తులు

అర్వపల్లి : గ్రామస్తులు రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం పనిచేయాలని జాజిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు రామసాని రవీందర్, వజ్జె నాగమ్మ కోరారు. మంగళవారం గ్రామంలోని పంచాయతీ కార్యాలయానికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కుర్చీలు బహూకరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మర్రి నర్సయ్య, మత్స్యసంఘం చైర్మన్ అంకిరెడ్డి వెంకులు, వజ్జె చిన్నవీరయ్య, నూకల కిష్టయ్య, కారింగుల శ్రీను, డాక్టర్ ఎ. వెంకన్న, జోగు సైదులు, ఎం. అంజయ్య పాల్గొన్నారు.

భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి



కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడుతున్న బాధితులు

దురాజ్‌పల్లి : నలబై మూడేళ్ల క్రితం పేదలకు ఇచ్చిన భూములను ఇతరులకు కేటాయిస్తూ జరుగుతున్న ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సంజీవరెడ్డికి జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామానికి చెందిన బాధితులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు విలేకరులతో మాట్లాడుతూ 1975లో భూముల్లేని పేదలకు సర్వేనంబర్ 72లో గల ప్రభుత్వ భూమిని 12 మందికి ఒక్కొక్కరికి 20గుంటల చొప్పున ఇచ్చారన్నారు. అయితే కొందరు వ్యక్తులు అక్రమంగా పట్టాలు మార్పిడి చేసి మా భూములపైకి వస్తున్నారని, మరికొందరికి రెవెన్యూ రికార్డుల్లో 10గుంటలు మాత్రమే ఉన్నట్లుగా చూపుతున్నారని తెలిపారు. తమకు ప్రభుత్వం కేటాయించిన 20గుంటలను అధికారులు సర్వే నిర్వహించి అందించాలని కోరారు. అదే విధంగా గ్రామంలో గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న బోర్ నీటిని వ్యవసాయానికి వినియోగిస్తున్నారని, దీనిపై కార్యదర్శికి ఫిర్యాదు చేయగా బోరు సీజ్‌చేస్తే ఎంపీడీఓ నెలకు రూ.3వేల చొప్పున నీటిని రైతులకు విక్రయించినట్లు తెలుస్తుందన్నారు. ఇప్పుడు సమస్య లేకపోయినా వేసవిలో ప్రజలకు తాగే నీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు దాసరి భిక్షం, గంగాధరి యాదయ్య, గడ్డం శ్రీశైలం, నర్ర గోపాల్, సూరారపు అర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి



క్యాలెండర్, డైరీలు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, నాయకులు

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంపీపీ మనీషా కోరారు. పీఆర్‌టీయూ టీఎస్ నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌లను మంగళవారం స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో దావుల వీర ప్రసాద్, జెల్లా ప్రసాద్, డి. మహేష్, సీహెచ్. ధర్మయ్య, ఎన్. వెంకటేశ్వర్లు, జె. పురుషోత్తం, జి. చంద్రారెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు డి. యల్లయ్య, సీహెచ్. నాగరాజు, సుగుణ, ప్రతాప్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల లబ్ధిదారులకు చెక్కుల అందజేత

మద్దిరాల : స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్డి నిర్మించుకున్న వారికి సింగిల్‌విండో చైర్మన్ ఎస్ఏ రజాక్, ఎంపీడీఓ ఫసియోద్దీన్ మంగళవారం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఫసియోద్దీన్ మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గోరంట్ల గ్రామంలో మరుగుదొడ్డి నిర్మించుకున్న లబ్ధిదారులకు చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకొని బహిరంగా మలవిసర్జనను అరికట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ నర్సింహారావు, ఏపీఓ ఈశ్వర్, పంచాయతీరాజ్ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, సర్పంచ్‌లు లౌడియాల వెంకన్న, రాంపాక మంజులసైదులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

Zone Guide

నేడు ఎమ్మెల్యే రాక

తుంగతుర్తి : నేడు మండలంలోని గానుగుబండ, కర్విరాల గ్రామాలకు స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ రానున్నట్లు టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి సైదులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులో మాట్లాడారు. టీఆర్‌ఎస్‌లో చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు. ఆయనతో పాటు టీఆర్‌ఎస్ నాయకులు పులుసు వెంకటనారాయణ, రాములు గౌడ్, ఓరుగంటి సత్యనారాయణ, సీతయ్య, జెలేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

నాగారం : నేడు మండల కేంద్రంతో పాటు శాంతినగర్ గ్రామానికి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ రానున్నట్లు టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని అంబయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులో మాట్లాడారు. టీఆర్‌ఎస్ పార్టీలో చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు. ఆయనతో పాటు టీఆర్‌ఎస్ నాయకులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, పానుగంటి నర్సింహారెడ్డి, బాలమల్లు, పొదిల రమేష్ ఉన్నారు.

బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం కృషి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

తుంగతుర్తి : బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం ఎమ్మార్పీస్ టీఎస్ నిరంతరం పని చేస్తోందని ఎమ్మార్పీస్ టీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కందుకూరి ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎస్‌టీఎస్ శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలంతా కలిసి రాజ్యాధికారం కోసం పోరాటాలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. డప్పు కొట్టే, చెప్పు కుట్టే వారికి రూ. 2000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకన్న, రాములు, జానీ, సోమయ్య, కుమార్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



ఫసియుద్దీన్
అంశం : మరుగుదొడ్లు
ఎంపీడీఓ, మద్దిరాల



మద్దిరాల :

ప్రశ్న : ప్రస్తుతం నిర్వహిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులు మండల కేంద్రంలో పూర్తి చేశారా?

జవాబు : ఇంకా పూర్తిగా మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తి కాలేదు. పనులు కొనసాగుతున్నాయి.

ప్రశ్న : స్వచ్ఛ బారత్ మిషన్ కింద మండల కేంద్రంలో ఇప్పటి వరకు ఎన్ని మరుగుదొడ్లు నిర్మించారు?

జవాబు : మొత్తం మండల కేంద్రంలో 1529 మరుగుదొడ్లు మంజూరయ్యాయి. అందులో 1040మరుగుదొడ్ల పనులు కొనసాగుతున్నాయి.151 మరుగుదొడ్లు పూర్తయాయి.

ప్రశ్న : నిర్మించుకున్న మరుగుదొడ్లకు నిధులు అందజేశారా?

జవాబు : గతంలో నిర్మించిన మరుగుదొడ్లకు రూ.29లక్షల50వేలు మంజూరయ్యాయి. వాటిని మంగళవారం నుంచి మండలంలోని గోరెంట్ల మద్దిరాలతో పాటు మిగత గ్రామాల్లో అందజేస్తున్నాం.

ప్రశ్న : కొంత మంది మరుగుదొడ్లు నిర్మించుకున్నా డబ్బులు ఇవ్వలేదని అంటున్నారు. దానిపై మీ స్పందన?

జవాబు : నిధులను ప్రభుత్వం విడుదల చేసిన వెంటనే ఆ డబ్బు లబ్ధిదారుల ఎకౌంట్లలో జమ చేయబడుతుంది.